# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 347 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, శనివారం.19.04.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి





# మంతులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి ధనసరి అనసూయ సీతక్క కి గజమాల తో స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

## 2000 వేల బైక్ లతో గట్టమ్మ నుండి వెంకటాపూర్ మీదుగా సాగిన బైక్ ర్యాలీ





**ములుగు నివాస్ న్యూస్ ఏప్రిల్ 18**

ములుగు జిల్లా వెంకటాపురంలో భూభారతి అవగాహన సదస్సు భారీగా హాజరైన అన్నదాతను భూభారతి సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి ఘన స్వాగతం పలికిన పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, ములుగు జిల్లా ప్రజలు అన్నదాతల భారీ ర్యాలీతో సందడిగా వెంకటాపురం కదం తొక్కిన కర్షకులు, కాంగ్రెస్ కార్యకర్తలు భూభారతి సదస్సులో ప్రసంగించిన మంత్రి సీతక్క


మంత్రి సీతక్క

భూభారతి చట్టంతో రైతుకు తన భూమిపై యాజమాన్య హక్కు దక్కనుంది తల్లికి బిడ్డకు మధ్య ఉన్న సంబంధమే, రైతుకు భూమికి మధ్య ఉంటుంది 10 ఏళ్లలో ధరణి సమస్యతో అన్నదాతలు ఇబ్బందులు పడ్డారు ధరణి కారణంగా యాజమాన్య హక్కులు కోల్పోయిన అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకున్నారు అధికారులను బెదిరించి వేలాది ఎకరాల ను ఒక సామాజిక వర్గం కొల్లగొట్టింది ధరణి పేరుతో దగా చేసింది ములుగు నియోజకవర్గంలో అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఒక రావు.. తనది కానీ భూమికి రైతుబంధు పేరుమీద వేల రూపాయలు పొందాడు రెవెన్యూ రికార్డుల్లో పేర్లు మార్చి ప్రజాధనాన్ని కొల్లగొట్టాడు అధికారులను బెదిరించి తమ పేరు మీదికి భూములు మార్చుకున్నారు ఇప్పుడు ఆ అధికారుల పై బెదిరింపులకు దిగుతున్నారు అందుకే రైతులకు న్యాయం చేసేందుకు భూభారతి చట్టాన్ని తీసుకొచ్చాం రైతుకు ధైర్యాన్ని, ధీమాను ఇచ్చే భూభారతి చట్టాన్ని తెచ్చిన సీఎం కి, పొంగులేటి శీనన్నకు ధన్యవాదాలు భూభారతి అవగాహన సదస్సుకు వెంకటాపూర్ మండలాన్ని ఎంపిక చేసినందుకు ములుగు జిల్లా పక్షాన కృతజ్ఞతలు భూమి అంటే ఆదాయ వనరే కాదు భూమి అంటే అధికారం ఆత్మగౌరవం అందుకే భూమిపై అన్నదాతలకు హక్కు కల్పించేందుకు భూ భారతి చట్టం తీసుకొచ్చాం ఈ చట్టాన్ని అధికారులు సక్రమంగా అమలు చేసి రైతులకు న్యాయం చేయాలి క్షేత్రస్థాయిలో విచారణ చేసి అసలైన హక్కుదారులకే పట్టా బుక్కులు ఇవ్వాలి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేదల ప్రభుత్వం, సంక్షేమ ప్రభుత్వం అన్నదాతకు అన్ని రకాలుగా ప్రజా ప్రభుత్వం అండగా నిలుస్తోంది ఇక కాలంలో పంట రుణాలను మాఫీ చేశాము సన్న వడ్లకు కింటాకు 500 రూపాయల బోనస్ ఇస్తున్నాం మూడు కోట్ల మంది ప్రజలకు ఉచితంగా రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నాం ఒక్కో వ్యక్తికి సన్న బియ్యం పంపిణీ



ద్వారా నెలకు 300 రూపాయల వరకు ఖర్చు చేస్తున్నాం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం కాకుండా, ఆర్టీసీ బస్సులను అప్పజెప్పాము ఒక ఏడాదిలోనే 59 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశాము ఒక ములుగు నియోజకవర్గంలోని 400 మందికి ప్రభుత్వ ఉద్యోగాలు దక్కాయి భూభారతి చట్టంతో రైతుల బాధలు పోయాయి భూమి పోతుందన్న భయాలు లేకుండా అన్నదాతలు ఇక నిశ్చింతగా ఉండొచ్చు ఈ కార్యక్రమలో జిల్లా అధ్యక్షులు పైడకుల అశోక్ ,జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు జై రైతన్న..జై జై రైతన్న

# భగవద్గీత, నాట్యశాస్త్రానికి యునెస్కో గుర్తింపు.. ప్రధాని మోదీ ఏమన్నారంటే.




**ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 18**

భగవద్గీత, నాట్యశాస్త్రానికి యునెస్కో మెమరీ ఆఫ్ ది వరల్డ్ రిజిస్టర్‌లో చోటు ఇది ప్రతి భారతీయుడు గర్వించదగిన క్షణంగా పేర్కొన్న ప్రధాని ఈ మేరకు 'ఎక్స్' వేదికగా ప్రత్యేక పోస్టు భారతీయులు ఎంతో పవిత్రంగా భావించే భగవద్గీతకు యునెస్కో గుర్తింపు దక్కింది. భగవద్గీతతో పాటు భరతముని రాసిన నాట్య శాస్త్రానికి కూడా ఈ గుర్తింపు దక్కడం విశేషం. భారతదేశ సాంస్కృతిక, తాత్విక వారసత్వానికి చారిత్రాత్మక గుర్తింపుగా వీటికి యునెస్కో మెమరీ ఆఫ్ ది వరల్డ్ రిజిస్టర్‌లో చోటు దక్కింది. భగవద్గీత, నాట్యశాస్త్రానికి యునెస్కో గుర్తింపు దక్కడం పట్ల ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ఈ సందర్భంగా ప్రధాని హర్షం వ్యక్తం చేశారు. ఇది ప్రతి భారతీయుడు గర్వించదగిన క్షణంగా పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ (ట్విట్టర్) వేదికగా పోస్టు పెట్టారు. "ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రతి భారతీయుడూ గర్వించదగ్గ క్షణం. యునెస్కో మెమరీ ఆఫ్ ది వరల్డ్ రిజిస్టర్‌లో భగవద్గీత, నాట్యశాస్త్రాన్ని చేర్చడం మన గొప్ప సంస్కృతి, జ్ఞానానికి దక్కిన గుర్తింపు. భగవద్గీత, నాట్యశాస్త్రం శతాబ్దాలుగా నాగరికతను, చైతన్యాన్ని పెంపొందించాయి. వారి అంతర్దృష్టులు ప్రపంచానికి స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి" అని ప్రధాని మోదీ తన 'ఎక్స్' పోస్టులో రాసుకొచ్చారు.

# జపాన్ లో నేడు సీఎం రేవంత్ రెడ్డి, షెడ్యూల్




**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 18**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జపాన్ పర్యటనలో భాగంగా శుక్రవారం టోక్యో నగరాన్ని సందర్శిస్తున్నారు. రాష్ట్రా నికి విదేశీ పెట్టుబడులు, సాంకేతికతను ఆకర్షించ డమే లక్ష్యంగా ఈ పర్యట నను సీఎం చేపట్టారు. ఈ పర్యటనలో ఆయన పలువురు పారిశ్రామిక వేత్తలు, జపాన్ ప్రభుత్వ ప్రతినిధులతో సమావేశమై, తెలంగాణలో పెట్టుబడు లకు అవకాశాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధిపై చర్చించనున్నారు. సీఎం రేవంత్ రెడ్డి టోక్యో పర్యటనను గాంధీ విగ్రహానికి పుష్పాంజలి సమర్పిస్తూ ప్రారంభించను న్నారు. అనంతరం టోక్యో గవర్నర్‌ను మర్యాదపూర్వ కంగా కలుసుకోనున్నారు. ఈ సమావేశం ద్వైపాక్షిక సంబంధాలను బలపరచ డంలో కీలకంగా మారనుంది. తర్వాత, భారత ఎంబసీ ఆధ్వర్యంలో జరగనున్న పారిశ్రామిక ప్రతినిధుల సమావేశంలో సీఎం పాల్గొననున్నారు. ఇందులో టయోటా, తోసిబా, ఐసిన్, ఎన్టీటీ వంటి దిగ్గజ సంస్థల సీఈవోలతో వేర్వేరుగా భేటీ అవుతారు. ఈ సమావేశాల్లో రాష్ట్రానికి పెట్టుబడులు, పరిశ్రమల స్థాపనపై చర్చించనున్నా రు. ఆ తర్వాత, జపాన్ ఓవర్సీస్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్ ఫర్ ట్రాన్స్‌పోర్ట్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ (జే ఓ ఐ ఎన్) ప్రతినిధులతో సీఎం సమావేశం కానున్నారు. ఈ సమావేశం ద్వారా తెలంగాణలో నగరాభి వృద్ధి, రవాణా రంగాలలో పెట్టుబడులను ఆకర్షించేం దుకు మార్గాలు చర్చించను న్నారు.అంతేకాకుండా, టోక్యోలోని ప్రసిద్ధ సుమిదా నది తీర ప్రాంతంను సీఎం సందర్శించనున్నారు. ఈ సందర్శన ద్వారా నగర ప్రణాళికల్లో కొత్త ఆలోచన లకు ప్రేరణ లభించే అవకాశం ఉంది. ఈ పర్యటన తెలంగాణకు అంతర్జాతీయ స్థాయిలో పెట్టుబడుల రాకకు దారి తీసేలా, రాష్ట్ర అభివృద్ధిలో కీలకంగా మారేలా ఉండబో తున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.

# నేడు సీతక్క నియోజకవర్గంలో భూభారతి ప్రాజెక్టు ప్రారంభోత్సవం

**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 18**



ములుగు జిల్లా కేంద్రంగా నేడు కీలక కార్యక్రమం జరుగనుంది. రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, కొండా సురేఖలు నేడు ములుగు జిల్లాలో పర్యటించనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన భూభారతి పైలట్ ప్రాజెక్ట్ ప్రారంభోత్సవం కోసం మంత్రులు ములుగు జిల్లా వెంకటాపూర్ మండ లాన్ని సందర్శించనున్నారు. శుక్రవారం ఉదయం 08:30 గంటలకు మంత్రులు బేగంపేట్ విమానాశ్రయం నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి. 09:15 గంటలకు ములుగు జిల్లా గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ వద్ద హెలిపాడ్‌కు చేరుకోనున్నారు. అక్కడి నుంచి మంత్రులు వెంకటాపూర్ మండలంలోని పివిసి కన్వెన్షన్ హాల్ కు చేరుకొని, 10:00 గంటలకు ప్రారంభ కార్యక్రమంలో పాల్గొంటారు. భూభారతి చట్టం పైలట్ ప్రాజెక్ట్ అనేది రాష్ట్ర ప్రభు త్వం చేపట్టిన ముఖ్యమైన భూముల రికార్డు నిర్వహణ పథకం. దీనివల్ల భూముల నమోదు, పునఃపరిశీలన, పౌరుల హక్కుల పరిరక్షణ లాంటి అంశాల్లో పారదర్శ కత పెరుగనుంది. ఈ కార్యక్రమం అనంతరం మంత్రులు 12:00 గంటలకు ములుగు డిగ్రీ కాలేజీకి తిరిగి బయలుదేరి, 12:30 గంటలకు హెలిపాడ్‌కి చేరుకుంటారు. అక్కడి నుండి హెలికాప్టర్‌లో బయలుదేరి ఆదిలాబాద్ చేరుకోనున్నారు. ఈ పర్యటనతో ములుగు జిల్లాలో భూభారతి పైలట్ ప్రాజెక్ట్ అమలుకు మంచి ప్రోత్సాహం లభించనుంది. ప్రజలకు భూసంబంధిత సేవలు మరింత సమర్ధవంతంగా అందించేందుకు ఇది ఒక కీలక దశగా పరిగణించవచ్చు.

# మోదీ పర్యటన ఏర్పాట్ల పర్యవేక్షణకు మంత్రులతో కమిటీ

**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 18**



పి ఎం మోదీ మే 2న అమరావతికి రానున్న నేపథ్యంలో అధికారులు ఏర్పాట్లు ముమ్మరం చేశారు. దాదాపు 5 లక్షల మంది ప్రజలు కూర్చునేలా సభా ప్రాంగణం కోసం 100 ఎకరాలు, పార్కింగ్ కోసం 250 ఎకరాలను సిద్ధం చేస్తున్నారు. ఏర్పాట్ల పర్యవేక్షణకు ప్రభుత్వం మంత్రులతో కమిటీని నియమించింది. అందులో లోకేశ్, పయ్యావుల, నారాయణ, సత్య కుమార్, నాదెండ్ల, రవీంద్ర ఉన్నారు. నోడల్ అధికారిగా ఐఏఎస్ వీరపాండ్యన్ను నియమిస్తూ ఉత్తర్వులిచ్చింది.

# వీడియో సాంగ్స్ చేస్తున్న పులిమామిడి గ్రామం కుర్రవాడు



నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా. జక్లేర్ ఫుల్ మామిడి గ్రామం మొట్టమొదటి సారిగా జానపదగేయం గుంజు గుంజు గుంజ వమ్యో యూట్యూబ్ ఛానెల్ వెంకట్ రోస్ 06 లో శ్రీశ్రీశ్రీ డా ఆదిత్య పరశ్రీ స్వామి చేతులమీదుగా విడుదల చేయడం జరిగింది. ఈ సాంగ్ చూస్తుంటే ఒక మూవీ లో చూసిన పీలింగ్ వస్తుంది. ఈ సాంగ్లో ఉట్కూరు మండలం పులిమామిడి గ్రామం కుర్రాడు కాళ్ళ వెంకట్ హీరో గా చేశారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గింజను కొనుగోలు చేస్తాం మండల అధ్యక్షులు అనంద్ గౌడ్





నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.మాగనూరు: మండల కేంద్రంలో రైతుల పండించిన వడ్లను ఈరోజు తెల్లవారుజామున నుండి ప్రతి రైతు కళ్ళం దగ్గరకు వెళ్లి రైతు పండించిన పంటను పరిశీలించి వడ్లను రైతు కల్లాల నుండి మిల్లులకు చేరావేయడంజరిగింది రైతులు ఆధైర్యపడవద్దని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గింజను కొనుగోలు చేస్తుందని మాగనూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ రైతుల పక్షాన నిలబడి రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామని తెలియజేశాడు

# పెగడబండ గ్రామానికి చెందిన వ్యక్తి.రోడ్డు ప్రమాదంలో మృతి



నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం కృష్ణ మండల పరిధిలో టైర్ రోడ్డు పెట్రోల్ బంక్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు స్థానికుల కథనం మేరకు మాగనూరు మండలం పెగడబండకి చెందిన అంజప్ప 36 బైక్ పై వెళ్తుండగా ఓ వాహనం ఢీకొని తలకు తీవ్ర గాయాలయ్యాయి 108 లో సమీప ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు

# పలు ప్రభుత్వ నూతన భవనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



నివాస న్యూస్ లక్ష్మీదేవి పల్లి

లక్ష్మీదేవి పల్లి మండలం, కొత్తగూడెం మండలల్లో గిరిజన ఇంజనీరింగ్ శాఖ ద్వారా నిర్మించిన ఆరోగ్య ఉప కేంద్రాలను మరియు పంచాయతీ భవనాలను శుక్రవారం నాడు కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ ఓ భాస్కర్,స్థానిక మండల తహసిల్దార్,డి ఈ మధుకర్,ఎ ఇ శ్రీకాంత్,పోలీస్ శాఖ అధికారులు మండల అధికారులు మరియు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా,శివలాల్, శ్రీకాంత్, స్థానిక సిపిఐ కాంగ్రెస్ నాయకులు పూణెం శ్రీనివాస్,మైనార్టీ జిల్లా కార్యదర్శి గౌస్ పాషా,అంతడుపుల కృష్ణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమ వివాహాలకు పోలీస్ ప్రొటెక్షన్‌పై సంచలన తీర్పు

## హైకోర్టు తీర్పుతో దంపతుల షాక్



హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్

ప్రేమించుకుని, పెద్దలను ఎదిరించి పెళ్లి చేసుకున్నవారికి పోలీస్ భద్రత ఎందుకివ్వాలి? అని ధర్మాసనం ప్రశ్నించింది. మేం ప్రేమ వివాహం చేసుకున్నాం కాబట్టి తల్లిదండ్రుల నుంచి ముప్పు ఉందని పోలీస్ సెక్యూరిటీ అడిగితే ఇవ్వలేమని కోర్టు తేల్చి చెప్పింది.

# దివ్యాంగ కుటుంబానికి ఇండియన్ స్కౌట్ అండ్ గైడ్ ఫెలోషిప్( ఎస్జీఎఫ్) వితరణ





నివాస్ న్యూస్ లక్ష్మీదేవిపల్లి

లక్ష్మీదేవి పల్లి మండలం శ్రీనగర్ కాలనీ పంచాయతీ పరిధిలోని ఇందిరానగర్ కాలనీ లో గీతా ఆశ్రమం దగ్గర నివాసం ఉంటున్న కర్నాటి కృష్ణకుమారి కుటుంబం పూర్తిగా దివ్యాంగ కుటుంబం. కుటుంబానికి పెద్ద దిక్కు కూడా కోల్పోయారు. ఈ నేపథ్యంలో గుడ్ ఫ్రైడే సందర్భంగా శుక్రవారం ఇండియన్ స్కౌట్ అండ్ గైడ్ ఫెలోషిప్ ( ఐఎస్.జి.ఎఫ్),ఉమెన్స్ గిల్డ్ ఆధ్వర్యంలో ఆ కుటుంబానికి నిత్యావసర సరకులను,పండ్లు కూరగాయలు,నగదు కొంత అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్జిఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు లోగాని శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఖాసిం,ఉమెన్స్ గిల్డ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ నూరిమెహరున్నిసా,జిల్లా కో ఆర్డినేటర్ జ్యోతిరాణి, జిల్లా ప్రతినిదులు చుంచు ఆంజమ్మ, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగాభూమిపుత్ర ఆదివాస సంఘం ఆవిర్భావ దినోత్సవం



నూగురు వెంకటాపురం నివాస్ న్యూస్ ఏప్రిల్ 18

వెంకటాపురం మండల కేంద్రం లో గల తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘం ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు శుక్రవారం రోజు తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘం టీబీఏఎస్ మండల కార్యాలయం నందు ఆదివాసి కుల పెద్ద వాసం లక్ష్మయ్య మరియు మహిళా నాయకులు కొబ్బరికాయలు కొట్టి న అనంతరం తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు పూనేం రామచంద్ర రావు టి బి ఏ ఎస్ సంఘం జెండాను ఆవిష్కరించారు ఆయన మాట్లాడుతూ ఆదివాసి ఉద్యమ కార్యకర్తలకు నాయకులకు శ్రేయోభిలాషులకు టీబీఏఎస్ మొదటి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసినారు నిరంతరం ఆదివాసి యువత ఆదివాసీల సమస్యలపై అలుపెరగని పోరాటం చేయాల నీ ఆయన యువతకు పిలుపునిచ్చారు అలాగే భవిష్యత్తులో భూమిపుత్ర ఆదివాసి సంఘం మరిన్ని విజయాలు చేకూర్చాలని ఆయన అన్నారు అందుకు కార్యకర్తలు సంసిద్ధులై సంఘ బాధ్యతలను మరింత ముందుకు తీసుకెళ్లడంలో సిద్ధంగా ఉండాలని ఆయన తెలియజేశారు ఆదివాసి హక్కులు చట్టాల పరిరక్షణకు భవిష్యత్తులో ఉద్యమాలను ఉధృతం చేయనున్నట్లు ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో పూనెం మునేశ్వరరావు ములుగు జిల్లా కన్వీనర్ తాటి లక్ష్మణ్ వెంకటాపురం మండల అధ్యక్షులు పొడెం రాజేష్ వాజేడు మండల అధ్యక్షులు ఇరుపలక్ష్మి సోలం స్వరూప పూనెం ఉషారాణి తాటి సుశీల పూనెం పవన్ కుమార్ పూనెం నాగరాజ్ కోరం ప్రసాద్ ఉండం రామచంద్ర ప్రసాద్ తాటి శ్రీనాథ్ చెరుకుల భాను ప్రసాద్ మడకం గణేష్ గుర్రం సాయి కోరం సందీప్ తదితరులు పాల్గొన్నారు


# కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, గ్యాస్ ధరల పెంపు నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలి : శివసేన.

క్రోసూరు నివాస్ న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 18 కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, గ్యాస్ ధరల పెంపు నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని శివసేన పార్టీ స్టేట్ ప్రెసిడెంట్ వినోదుల నరసింహరావు డిమాండ్ చేశారు. పెదకూరపాడు నియోజకవర్గం క్రోసూరు లోని విలేకరులతో మాట్లాడుతూ ఇంధన ధరల పెరుగుదల సామాన్య ప్రజల జీవనాన్ని దుర్భరం చేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పాకిస్థాన్ వంటి దేశాలతో పోలిస్తే మన దేశంలోనే పెట్రోల్ ధరలు అధికంగా ఉండటం శోచనీయమని అన్నారు. ఈ మేరకు కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరీకి లేఖ రాశారు అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు తగ్గుముఖం పట్టినప్పటికీ, కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ ధరలను తగ్గించకపోవడం విమర్శలకు తావిస్తోందని అన్నారు. కేంద్రం విధిస్తోన్న సెస్సుల కారణంగా రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని వినోదుల నరసింహరావు ఆవేదన వ్యక్తం చేశారు.

# కన్నాయిగూడెం మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు తాటి రాజబాబు కుమారుని వివహ మహోత్సవానికి మంత్రి సీతక్క ని మరియు పరకాల శాశనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి కు లగ్న పత్రిక ఇచ్చి వివాహానికి ఆహ్వానించిన కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ నాయకులు

ములుగు నివాస్ న్యూస్ ఏప్రిల్ 18


శుక్రవారం రోజునా ములుగు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర పంచాయతి రాజ్, గ్రామీణభివృద్ధి శిశు, స్త్రీ సంక్షేమ శాఖ మంత్రి మరియు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డ్ కన్నాయిగూడెం మండల కిసాన్ కాంగ్రేస్ అధ్యక్షులు తాటి రాజబాబు ఏకైక కుమారుడు నాగరాజు వివాహ మహోత్సవ లగ్న పత్రిక ఇచ్చి వివాహానికి ఆహ్వానించిన కన్నాయిగూడెం మండల కాంగ్రేస్ నాయకులు తేదీ 20 :04:2025 ఆదివారం రోజునా ముహూర్తం వధువు స్వగృహం లో జరుగును అలాగే తేదీ:22:04:2025 మంగళవారం రోజునా వరుడి స్వగృహం బుట్టాయిగూడెం(కోత్తురు) లో రిసెప్షన్ ఉండును కావున ఈ యొక్క కళ్యాణనికి వచ్చి మీ యొక్క గొప్ప మనుసుతో మా యొక్క వధూవరులను ఆశీర్వదించగలని వివాహ పత్రిక ఇచ్చి



ఆహ్వానించిన మండల కాంగ్రేస్ నాయకులు ఈ కార్యక్రమం కన్నాయిగూడెం మండలం కాంగ్రేస్ నాయకులు, జిల్లా నాయకులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# భగవద్గీత, నాట్యశాస్త్రానికి యునెస్కో గుర్తింపు..!

## ప్రధాని మోదీ “ప్రతి భారతీయుడూ గర్వించదగ్గ ఘనత”..! సాంస్కృతిక, తాత్విక వారసత్వానికి అంతర్జాతీయ గుర్తింపు.. !





హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 18:

భారతీయుల ఆధ్యాత్మిక జీవన శైలికి మార్గదర్శకంగా నిలిచిన భగవద్గీత, భారత నాట్య సంప్రదాయాలకు ఆధారశిలగా నిలిచిన నాట్యశాస్త్రం తాజాగా యునెస్కో నుండి విశిష్ట గుర్తింపును పొందాయి. ఈ రెండు అద్భుత గ్రంథాలు “యునెస్కో మెమరీ ఆఫ్ ది వరల్డ్ రిజిస్టర్” (UNESCO Memory of the World Register)లో స్థానం దక్కించుకోవడం భారతదేశ సాంస్కృతిక ఘనతకు మరొక మైలురాయిగా చరిత్రలో నిలిచిపోతుంది.

న్యాయవాది పిట్టా శ్రీనివాసరెడ్డి స్పందన

సుప్రీం కోర్టు న్యాయవాది, బీజేపీ లీగల్ సెల్ జాతీయ నాయకులు పిట్టా శ్రీనివాసరెడ్డి ఈ సందర్భంగా తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, “భగవద్గీత మరియు నాట్యశాస్త్రం యునెస్కో గుర్తింపు పొందిన ఈ అద్భుత ఘట్టం ప్రతి భారతీయుని గర్వించాల్సిన సందర్భం. ఇది మన దేశ తాత్వికతకు, సాంస్కృతిక విలువలకు లభించిన అంతర్జాతీయ ధృవీకరణ” అని అన్నారు.

ఈ విశిష్టమైన పరిణామం పట్ల పిట్ట శ్రీనివాస్ రెడ్డి సుప్రీంకోర్టు న్యాయవాది ప్రత్యేకంగా స్పందించారు. “ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతి భారతీయుడూ గర్వించదగ్గ క్షణం ఇది. యునెస్కో మెమరీ ఆఫ్ ది వరల్డ్ రిజిస్టర్‌లో భగవద్గీత, నాట్యశాస్త్రాన్ని చేర్చడం మన గొప్ప సంస్కృతి, జ్ఞానానికి లభించిన గుర్తింపు. ఇవి శతాబ్దాలుగా నాగరికతను, చైతన్యాన్ని పెంపొందించాయి. ఈ గ్రంథాల అంతర్దృష్టులు ప్రపంచానికి స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి,” అని ఎంతో కాలం నుంచి భారతదేశానికి గుర్తింపు రానిది మన ప్రధాని మోడీ వచ్చినంక భారతదేశానికి గుర్తింపు వచ్చింది అని పేర్కొన్నారు

యునెస్కో గుర్తింపు వెనుక ఉద్దేశం

యునెస్కో మెమరీ ఆఫ్ ది వరల్డ్ కార్యక్రమం, మానవాళి



యొక్క మేధో సంపదను, విలువైన గ్రంథాల రూపంలో భద్రపరిచేందుకు, ఆధ్యాత్మిక, శాస్త్రీయ ధనాన్ని గుర్తించి, భవిష్య తరాలకు అందించేందుకు రూపొందించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా భగవద్గీత, నాట్యశాస్త్రానికి చోటు దక్కడం భారతదేశ ప్రాచీన విజ్ఞానానికి లభించిన గొప్ప సర్టిఫికేట్ అని చెప్పవచ్చు.


సంస్కృతిక మైనా: భగవద్గీత – నాట్యశాస్త్రం

భగవద్గీత మానవ ధర్మాన్ని, జీవన మార్గాన్ని అర్థవంతంగా వివరించే తాత్విక గ్రంథం. నాట్యశాస్త్రం భారతీయ నాట్య కళల మూలాధారంగా, నృత్య, సంగీత, రూపక కళల పరంపరను నిర్మించిన ఆధారబలం. ఈ రెండు గ్రంథాలు భారతీయ సంస్కృతికి శాశ్వత కీర్తిపత్రాలుగా నిలిచినవే. ఈ ఘనత భారతదేశం పట్ల ప్రపంచ దృష్టిని మరింత ఆకర్షించే అంశంగా మారనుంది. భవిష్యత్ తరాలకు భగవద్గీత, నాట్యశాస్త్రం విలువలను చేరవేయడంలో ఇది ప్రధాన భూమిక పోషించనుంది.

# ఇద్దరు పిల్లలను నరికి చంపి తల్లి ఆత్మహత్య

మేడ్చల్ జిల్లా నివాస్


న్యూస్ ఏప్రిల్ 18 గాజుల రామారంలో ఓ తల్లి ఇద్దరు పిల్లలను నరికి చంపి ఆపై తానూ ఆత్మహత్య ఇద్దరు పిల్లలను వేట కొడవలితో మట్టుపెట్టిన కన్న తల్లి.. ఆపై ఆరంతస్తుల భవనంపై నుండి దూకి ఆత్మహత్య! అయితే నిన్న గురువారం జరిగిన ఈ దారుణ ఘటనపై కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. పిల్లలు ఆశిష్ (7), హర్షిత్ (4)కి శ్వాసకోశ సమస్యలు ఉండటంతో ప్రతి 3, 4 గంటలకు ఒకసారి డ్రాప్స్ వేయాలి. దీంతో తేజస్విని తనలోతాను మానసికంగా కుంగిపోయినట్లు సమాచారం. మెరుగైన వైద్యానికి భర్త సహకరించట్లేదు. ఎంత ఆస్తి ఉన్నా పిల్లలకు పనికిరాకుండా పోతోంది. ఏమైనా మాట్లాడితే భర్త



కోపంతో కసురుకుంటాడు. నా పరిస్తితి పిల్లల పరిస్తితి మరి దారుణంగా తయారైంది. అని సూసైడ్ నోట్ రాసింది

# మే 8న ఏపీ కేబినెట్ సమావేశం

అమరావతి నివాస్ న్యూస్ ఏప్రిల్ 18 ఏపీ కేబినెట్ మే 8న ఉదయం 11 గంటలకు సమావేశం కానుంది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగే ఈ భేటీలో చర్చించే అంశాలపై ప్రతిపాదనలు పంపాలని ప్రభుత్వశాఖలను ఆదేశించారు. మే 6వ తేదీ సాయంత్రం 6 గంటలకల్లా ప్రతిపాదనలు పంపాలని సూచించారు.



# కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు అరుదైన గౌరవం



**ఢిల్లీ/ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 18**

యంగ్ గ్లోబల్ లీడర్స్ అవార్డుకు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఎంపికయ్యారు. ప్రపంచ వ్యాప్తంగా 50 దేశాలకు చెందిన 116 మందిని ఈ అవార్డుకు ఎంపిక చేసింది.


# భూమన కరుణాకర్ రెడ్డి పై కేసు నమోదు.



**తిరుపతి నివాస్ న్యూస్ ఏప్రిల్ 18**

రెండు పెట్టండి ఎస్వీ గోశాలలో గోవుల మృతిపై ప్రశ్నించిన టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి. గోశాలలో 191 ఆవులు ఏడాది కాలంలో చనిపోయాయి అంటూ గోశాల అధికారులు స్పష్టం చేశారని మాట్లాడిన భూమన. గోవులు మృతి చెందలేదంటున్న పాలకమండలి. ఎస్వీ గోశాల పై అసత్యపు ప్రచారం చేశారు అంటూ ఫిర్యాదు చేసిన టీటీడీ పాలకమండలి సభ్యుడు భాను ప్రకాష్ రెడ్డి క్రైమ్ నెంబర్ 62/20 25 బి.ఎన్.ఎస్ యాక్ట్ 353(1), 299, 74 ఆఫ్ ఐటీ యాక్ట్ సెక్షన్ లు కింద భూమన పై కేసు. ఎస్ వి యూనివర్సిటీ సీఐ రామయ్య కేసు నమోదు చేసినా భూమున ను అరెస్టు చేస్తారా ..?లేదా...? అయోమయ పరిస్థితి.

# జింకల వేటలో హైదరాబాద్ బడాబాబుల కొడుకులు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 18**

హైదరాబాద్ నుండి కర్నూలు వెళ్లి కృష్ణ జింకలను వేటాడుతున్న వైనం తమ కొడుకులను కాపాడుకునేందుకు, పైఅధికారుల మీద ఒత్తిడి తెచ్చి కేసులు నమోదు కాకుండా ఆపుతున్న బడాబాబులు కేవలం గత మార్చి నెలలోనే ఆదోని, ఆలూరు, మంత్రాలయం ప్రాంతాల్లో పొలాల్లో తిరిగే 12 జింకలు కాల్చినట్టుగా గుర్తించిన స్థానిక పోలీసులు వేటగాళ్లంతా హైదరాబాద్ నుండి వచ్చారని స్పష్టమైన ఆధారాలు ఉన్నప్పటికీ, ఉన్నతాధికారుల ఒత్తిడి వల్ల కేసు నమోదు చేయని స్థానిక పోలీసులు

# నందిగామ ఎన్నికల సన్నద్ధం



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

ఎన్టీఆర్ జిల్లా : ఈరోజు రెవెన్యూ డివిజన్ అధికారి కె. బాలకృష్ణ ఆధ్వర్యంలో అన్ని పార్టీ ల పొలిటికల్ మీటింగ్ జరిగింది. కేంద్ర ఎన్నికల సంఘం ప్రతినెల పొలిటికల్ లీడర్స్ తో సమావేశం నిర్వహించి ఓట్లు చేర్పింపుగాని అదే విధంగా ఇతర బూత్ ల సమస్యలు, ఎలా పరిష్కారం చేయాలనే విషయాలపై చర్చించటం కొరకు సమావేశం నిర్వహించడం జరిగింది. నూతన ఓట్లు చేర్పింపు జూన్ మొదటి వారంలో అన్ని కళాశాలలో నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. వచ్చే సంవత్సరం స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా ఇప్పటినుండే ఎన్నికల జాబితాలపై కసరత్తు మొదలు పెట్టామని తెలిపారు. ఈ సమావేశంలో వచ్చిన పొలిటికల్ లీడర్ లు వాళ్ళ అభిప్రాయాలు చర్చించి నివేదిక రూపంలో కేంద్ర ఎన్నికల సంఘానికి పంపించడం జరుగుతుందని ఆర్డిఓకే బాలకృష్ణ తెలిపారు.

# గ్రూప్-1 పరీక్షను రద్దు చేసి మళ్ళీ నిర్వహించాలి కవిత



**హైదరాబాద్ నివాస్ న్యూస్ ఏప్రిల్ 18**

తెలంగాణ : గ్రూప్-1 పరీక్షను రద్దు చేసి మళ్ళీ నిర్వహించాలని డిమాండ్ చేస్తూ సీఎం రేవంత్‌కు బి ఆర్ ఎస్. ఎం ఎల్ సి కవిత బహిరంగ లేఖ రాశారు. గ్రూప్-1 నిర్వహించడంలో ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా నిరుద్యోగుల జీవితాలు అగాధంలోకి నెట్టివేయబడ్డాయని లేఖలో పేర్కొన్నారు. 'ఉద్యోగ నియామకాల్లో పారదర్శకం లేమి తేటతెల్లమైంది. నియామకాల్లో పారదర్శకత, జవాబుదారీ లోపించింది. గ్రూప్ -1 నిర్వహించిన తీరు, ఫలితాల వెల్లడిపై అభ్యర్థుల్లో అనేక సందేహాలు ఉన్నాయి' అని తెలిపారు.

# సిలువను మోసిన క్రైస్తవులు



అమరావతి **నివాస్ న్యూస్ ప్రతినిధి** ఏప్రిల్ 18. గుడ్ ఫ్రైడే సందర్భంగా అత్తలూరులో శుక్రవారం క్రైస్తవులు శిలువ యాత్ర నిర్వహించారు. ఏసు క్రీస్తు లోకరక్షణ కొరకు శిలువపై మేకులతో కొట్టబడి మానవుని రక్షించుట కొరకు మరణించారనివి ఫాదర్ కస్పార్ తెలిపారు. ఈ సందర్భంగా క్రైస్తవులు శిలువ యాత్ర చేపట్టారు. అత్తలూరు గ్రామంలో పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. నీవు నేను చేసిన పాపములకు ప్రభువైన యేసు శిలువలో మరణించి మనకు రక్షణ కల్పించాలని ఫాదర్ తెలిపారు. అనంతరం ఉపవాస ప్రార్థన ముగించుకొని ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. సిలువలో ఏసుప్రభు పరికరా ఏడు మాటలు ఒక్కొక్కరి ద్వారా పలికించారు.

# పుట్టినరోజు సందర్భంగా అన్నప్రసాద వితరణ



భీమవరం **నివాస్ న్యూస్ ప్రతినిధి** ఏప్రిల్ 18. గత ఆరు సంవత్సరాలుగా దాతలు, భక్తుల సహకారంతో ప్రతి శుక్రవారం పేదల ఆకలి తీర్చడానికి మావుళ్ళమ్మ సేవాసమితి ఆధ్వర్యంలో అన్న సమారాధన నిర్వహిస్తున్నామని సేవాసమితి కార్యదర్శి రేవూరి గోగురాజు తెలిపారు. శుక్రవారం చిరంజీవి దూది ధనుంజయ్ పుట్టినరోజు సందర్భంగా వారి అమ్మమ్మ ,తాతయ్య లు సూరాబత్తుల లక్ష్మీ దుర్గ ,హరీష్ ల సౌజన్యంతో 1500 మందికి సమారాధనలో అన్నప్రసాదాలు అందించామని సమితి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమితి గౌరవాధ్యక్షులు పంజా లక్ష్మణరావు, కోశాధికారి మొదలవలస నాగేశ్వరరావు, కోరసిక వెంకటేశ్వరరావు, కొండేపూడి గణపతి, అల్లు శ్రీనివాసులు పాల్గొన్నారు

# వక్ఫ్ బోర్డు చట్ట సవరణను వ్యతిరేకిస్తూ ఆగ్రహం వ్యక్తంచేసిన ముస్లిం జెపిసి..

## ఈ నెల 21 తేదీ ముస్లిం జెఏసి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ...




కావలి **నివాస్ న్యూస్ ప్రతినిధి** కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన వక్ఫ్ బోర్డు చట్ట సవరణ, ముస్లిం ఆస్తులను స్వాధీనం చేసుకునే కుట్రలో భాగమేనని ముస్లిం జెఏసి నాయకులు ఆరోపించారు. ఈ చట్ట సవరణను వ్యతిరేకిస్తూ ఈనెల 21 సోమవారం ఉదయం 9 గంటలకు కావలి పట్టణంలోని జెండా చెట్టు వద్ద నుంచి ర్యాలీగా బయలుదేరి ఆర్డీవో కార్యాలయం వరకు భారీ ర్యాలీ చేపట్టినట్లు తెలిపారు. పట్టణంలోని జర్నలిస్ట్ క్లబ్‌లో శుక్రవారం జేఏసీ నాయకులు షేక్ నషీర్ అహ్మద్, ఎంబి ఎఫ్ రెహమాన్, షేక్ షారుక్, వామపక్ష నాయకులు లక్ష్మీ రెడ్డి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ. భారత రాజ్యాంగం అన్ని మతాలకు వారి ఆస్తులను నిర్వహించుకునే హక్కును కల్పించిందని,అయితే కేంద్ర ప్రభుత్వం ఈ హక్కును కాలరాయడానికి ప్రయత్నిస్తోందని విమర్శించారు.

# గుడ్ ఫ్రైడే సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు పాల్గొన్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్





అమరావతి**నివాస్ న్యూస్ ప్రతినిధి** అమరావతి మండలం లేమల్లె గ్రామంలో గుడ్ ఫ్రైడే సందర్భంగా జరిగిన ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొన్న పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో ఎమ్మెల్యేకు ఆశీర్వాదం అందించిన పాస్టర్లు గుడ్ ఫ్రైడే పవిత్ర దినం ప్రభువైన యేసు క్రీస్తు చేసిన త్యాగాన్ని గుర్తు చేస్తుందన్న ఎమ్మెల్యే క్రీస్తు పంచిన ప్రేమ, త్యాగం, క్షమాశీలతను గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందన్న ఎమ్మెల్యే ఈ గుడ్ ఫ్రైడే రోజున మనం ఆయన త్యాగాన్ని స్మరించుకుంటూ, సమాజంలో మానవతా విలువలు బలపడేలా కృషి చేయాలని ఆకాంక్షించిన ఎమ్మెల్యే.గుడ్ ఫ్రైడే సందర్భంగా ప్రతి ఒక్కరి జీవితంలో ఏసుక్రీస్తు శాంతి,సమాధానాన్ని నింపాలని కోరిన ఎమ్మెల్యే.


# రతన్ టాటా ఆవిష్కరణ లో పాల్గొన్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్






అమరావతి **నివాస్ న్యూస్ ప్రతినిధి** గుంటూరు జిల్లా లాం గ్రామంలో లోటస్ ఇన్ఫ్రా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రతన్ టాటా విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న పెదకూరపాడు నియోజకవర్గ సభ్యులు భాష్యం ప్రవీణ్ కు కమిటీ వారు రతన్ టాటా మెమోటోను అందజేశారు ఆయన వెంట కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు


# కేంద్ర పురావస్తు శాఖ రివిజినల్ జాయింట్ డైరెక్టర్ శ్రీమతి టి లక్ష్మీ నీ సన్మానించిన జాస్తి



అమరావతి **నివాస్ న్యూస్ ప్రతినిధి** ఆంధ్రప్రదేశ్ వారసత్వానికి పుట్టినిల్లుఏపీ ప్రజలకు, పర్యాటకులకు ప్రపంచ వారసత్వ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన కేంద్ర పురావస్తు శాఖ వెస్ట్రన్ రీజియన్ రీజనల్ జాయింట్ డైరెక్టర్ శ్రీమతి టి శ్రీలక్ష్మి ప్రపంచ వారసత్వ దినోత్సవం సందర్భంగా అనేక సంవత్సరాలుగా దేశ ప్రజలకు సేవలు అందిస్తూ ప్రస్తుతం కేంద్ర పురావస్తు శాఖ వెస్ట్రన్ రీజియన్ రీజినల్ జాయింట్ డైరెక్టర్ గా అనేక రాష్ట్రాలను పర్యవేక్షిస్తూ విశేష సేవలు అందిస్తున్న తెలుగు అధికారి శ్రీమతి టి శ్రీ లక్ష్మిని ఈరోజు ముంబైలోని సియాన్ లో గల వారి కార్యాలయంలో కలిసి తిరుమల వెంకటేశ్వర స్వామి వారి శేష వస్త్రంతో ఘనంగా సన్మానించి ప్రపంచ వారసత్వ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన అఖిల భారత పంచాయతీ పరిషత్ (న్యూఢిల్లీ) జాతీయ ఉపాధ్యక్షులు మరియు అమరావతి అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ జాస్తి వీరాంజనేయులు ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ లోని ప్రపంచ పర్యాటక కేంద్రాలుగా వెలుగొందుతున్న అమరావతి మహాచైత్యం, మ్యూజియం, నాగార్జునకొండ, లేపాక్షి,గండికోట తదితర చారిత్రక కట్టడాలు స్మారకాలు మ్యూజియంల అభివృద్ధి గురించి చర్చించారు. కేంద్ర పురావస్తు శాఖ రీజినల్ జాయింట్ డైరెక్టర్ శ్రీమతి టి శ్రీలక్ష్మి డాక్టర్ జాస్తి వీరాంజనేయులు కు శాతవాహనుల కాలం నాటి అద్భుత కట్టడం ఆయన నెల్లూరు జిల్లాలోని గొట్టి ప్రోలు చరిత్రకు సంబంధించిన పుస్తకమును బహుకరించారు

# కాంట్రాక్టర్ల ప్రయోజనానికే బైపాస్

కొత్తవలస :**నివాస్ న్యూస్ ప్రతినిధి** శృంగవరపుకోటకు బైపాస్ అవసరం లేదని, కాంట్రాక్టర్ల ప్రయోజనానికే ఆ రోడ్డు నిర్మాణం చేపడుతున్నారని ఎపి రైతుసంఘం నాయకులు తెలిపారు. ఈ మేరకు 516బి జాతీయ రహదారికి సంబంధించి బైపాస్‌లో భూములు కోల్పోతున్న కొత్తవలస, శృంగవరపుకోట మండలాల రైతులు ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజుకు శుక్రవారం వినతులు అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి బుద్ధరాజు రాంబాబు, పోరాట కమిటీ కన్వీనర్ మద్దిల రమణ, కో-కన్వీనర్ గొంప కృష్ణమూర్తి మాట్లాడుతూ బైపాస్ ఆవశ్యకత శృంగవరపుకోటకైతే అవసరం లేదని స్పష్టంచేశారు. కాంట్రాక్టర్ల ప్రయోజనాల కోసం, కేంద్రమంత్రుల భూముల పక్క నుంచి బైపాస్ తీసుకెళ్లి, భూమికి రేటు పెంచడం కోసం పేద రైతుల పొట్ట కొట్టడం సరికాదని చెప్పారు. ప్రస్తుతం విశాఖ-అరకు రహదారిని విస్తరిస్తే సరిపోతుందని, భూమి కూడా ప్రభుత్వం కొనుగోలు చేయాల్సిన అవసరం లేదని తెలిపారు. మరోవైపు ప్రస్తుత మార్కెట్ విలువకు, ప్రభుత్వ ధరకు ఐదు నుంచి పది రెట్ల వ్యత్యాసం ఉందన్నారు. రైతుల భూములను సేకరిస్తే, మార్కెట్ ధరను పరిగణనలోకి తీసుకొని 2013 భూ సేకరణ చట్టం ప్రకారం పరిహారం ఇవ్వాలని డిమాండ్‌చేశారు. బైపాస్ వెళ్లే గ్రామాలు శృంగవరపుకోట, కొత్తవలస పట్టణాలకు ఆనుకొని ఉన్నందున గజాల్లో అమ్మకాలు సాగుతున్నాయని, ప్రభుత్వ పరిహారం కూడా గజాలు చొప్పున నిర్ణయించి ఇప్పించాలని కోరారు.



## షటిల్ టోర్నమెంట్ ను ప్రారంభించిన కావలి ఎమ్మెల్యే



కావలి నివాస్ న్యూస్ ప్రతినిధి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు జన్మదినం సందర్భంగా కావలి పట్టణంలోని జవహార్ భారతి కాలేజీ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన షటిల్ టోర్నమెంట్ ను కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి శుక్రవారం ప్రారంభించారు. క్రీడలను ప్రారంభించిన ఆయన సరదాగా కాసేపు షటిల్ ఆడారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వం తో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని తెలిపారు. గెలిచినప్పుడు ఒదిగి ఉండాలని, ఓడినప్పుడు కృంగిపోకుండా తిరిగి విజయం కోసం ప్రయత్నించాలని క్రీడాకారులకు తెలిపారు.. ప్రతి ఒక్కరూ తమ ఒత్తిడిని తగ్గించుకోవడానికి కాసేపు ఆటలు ఆడాలని తెలిపారు. చంద్రబాబు నాయుడు జన్మదినం సందర్భంగా షటిల్ టోర్నమెంట్ ను ఏర్పాటు చేసిన నిర్వాహకులను ఆయన అభినందించారు.

## కరెంట్ చార్జీలు పెంచడం దారుణం -వర్కర్స్ పార్టీ ఆఫ్ ఇండియా



అమలాపురం నివాస్ న్యూస్ ప్రతినిధి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వర్కర్స్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్రఅధ్యక్షులు దేవాదుల సూర్యనారాయణమూర్తి మాట్లాడుతూ కరెంట్ బిల్లులు పై అత్యధిక చార్జీలను పెంచడం దారుణమని, ఎలక్షన్ ముందు ఎన్డి ఏ కూటమి తెలుగుదేశం పార్టీ విద్యుత్తు చార్జీలను తగ్గిస్తామని హామీ ఇచ్చిందని, కానీ నేడు అత్యధిక పేద గృహదారులకు కరెంట్ బిల్లులు చూస్తే ఆశ్చర్యం వేస్తోందని, యూనిట్ ధరలు తగ్గిస్తామని చెప్పి సర్ చార్జీలతో వసూలు చేయడం దారుణమని,సామాన్య పేద గృహదారులు విద్యుత్ వినియోగం వినియోగించాలంటేనే భయాందోళనలకు గురవుతున్నారని, సామాన్య గృహాలకు వాడే బిల్లులు అత్యధిక స్థాయిలో రావడంతో సామాన్య ప్రజల సతమవుతున్నారని,ఇచ్చిన హామీ నెరవేర్చక పేదలపై చార్జీలు పెంచడం దారుణమని, సామాన్యుల గృహ వినియోగదారుల యూనిట్ ధర మూడు రూపాలు ఉన్నదని,ఇటు వ్యాపారస్తులు, గృహ వినియోగదారులు ప్రజలకు ఇబ్బందికరంగా ఉన్నదని,ఇప్పటికైనా ఎన్డీఏ కూటమి విద్యుత్తు చార్జీల ధరలు తగ్గించాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## రవికుమార్ కు ప్రభుత్వ కందుకూరి విశిష్ట రంగస్థల పురస్కారం...



సఖినేటిపల్లి నివాస్ న్యూస్ ప్రతినిధి రాష్ట్రస్థాయి కందుకూరి ప్రతిష్టాత్మక రంగస్థల పురస్కారం - 2025 సం నకు చెందిన ప్రముఖ కవి, రచయిత, వి. టి. జూనియర్ కళాశాల ఇంగ్లీష్ అధ్యాపకుడు నల్లి రవికుమార్ 2025 కందుకూరి ప్రతిష్టాత్మక రంగస్థల పురస్కారానికి ఎంపికయ్యారు. తెలుగు నాటక రంగ దినోత్సవం సందర్భంగా విజయవాడలోని తుమ్మలపల్లివారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, చలనచిత్ర, టివి, రంగస్థల అభివృద్ధి శాఖ మంత్రి కందుల దుర్గేశ్ చేతులమీదుగా ఈ అవార్డుని అందుకున్నారు. ఈసందర్భంగా తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి తాడి సత్యనారాయణ,నాయకులు అభినందనలు తెలిపారు. రంగస్థలనేపథ్య కుటుంబం నుండి వచ్చిన రవికుమార్ 1997 లో ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి థియేటర్ ఆర్ట్స్ - రంగస్థల నటనలో ఫి. జి డిప్లొమా పూర్తిచేసి, తెలుగు రంగస్థల ప్రసిద్ధులు డాక్టర్ అత్తిలి కృష్ణారావు, ఎన్. డి. వి. ప్రసాద్, సినీ స్టార్ మేకర్ లంక సత్యానంద్ ల శిక్షణలో నటన, నాటక రచన, నాటక నిర్మాణంలో మెళకువలు నేర్చుకున్నారు. పెద్ద బాలశిక్ష, అంతర్మథనం, గొయ్యి, కనువిప్పు, వంటి పలు తెలుగు నాటకాలలో నటించారు. 2007. 2008 సంవత్సరాలలో ఆకాశవాణి విజయవాడ కేంద్రంలో 'వాణి" శిక్షణ పూర్తిచేసి వివిధభారతి చానల్ లో ' కాజువల్ రేడియో అనౌన్సర్' గా, ఆకాశవాణికి చెందిన రెయిన్బో కృష్ణవేణి ఎఫ్. ఎం. 102. 2 ఛానల్ లో రేడియో జాకీగా పనిచేశారు. ఎఫ్.ఎమ్.లో సినిమా పాటలతో కూడిన "సరాగం " అనే ప్రాయోజిత ప్రోగ్రామ్ కి ఏభై ఎపిసోడ్ లకు సంభాషణలు రాశారు. ఆకాశవాణి - విశాఖపట్నం, విజయవాడ రేడియో కేంద్రాలలో రేడియో నాటికలలో పాల్గొన్నారు. రేడియో నాటిక రచయితగా, ప్రయోక్తగా కూడా వ్యవహరించారు. లెక్చరర్ గా పలు సామాజిక అంశాలపై 'వనవాసం, ఆదర్శం, మహమ్మారి" వంటి లఘు నాటికలు రచించి, విద్యార్థులచే ప్రదర్శింప చేశారు. పలు జాతీయస్థాయి సెమినార్లలో తెలుగు సాంఘిక నాటకాలు , భారతీయ నాటక రంగంలోని అంశాలపై ముఖ్యంగా ప్రముఖ సినీనటుడు, దర్శకుడు, ఇంగ్లీష్ నాటకకర్త గిరీష్ కార్నర్డ్ నాటకాలపై పరిశోధన పత్రాలు సమర్పించారు.

## విద్యార్థులకు మెనూ సక్రంగా అందించాలి

రాజవొమ్మంగి (అల్లూరి సీతారామరాజు జిల్లా) :నివాస్ న్యూస్ ప్రతినిధి ప్రభుత్వ వసతిగృహాల్లో ఉంటున్న విద్యార్థులకు సిబ్బంది సక్రమంగా మెనూ అందజేయాలని, వారి ఆరోగ్య, యోగక్షేమాలు నిరంతరం పర్యవేక్షించాలని రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి అన్నారు. మండలంలోని అమీనాబాద్ గిరిజన సంక్షేమ బాలికోన్నత ఆశ్రమ పాఠశాలను ఆకస్మిక తనఖీ నిర్వహించారు. పాఠశాల రిజిస్టర్లు, స్టాక్ రూము, పాఠశాల పరిసరాలు పరిశీలించారు. దూసరిపాము, విద్యార్థినులతో మాట్లాడారు, వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకుని సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే తమకు తెలియజేయాలని సూచించారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

## సిలువను మోసిన క్రైస్తవులు



అమరావతి నివాస్ న్యూస్ ప్రతినిధి గుడ్ ఫ్రైడే సందర్భంగా అత్తలూరులో శుక్రవారం క్రైస్తవులు శిలువ యాత్ర నిర్వహించారు. ఏసు క్రీస్తు లోకరక్షణ కొరకు శిలువపై మేకులతో కొట్టబడి మానవుని రక్షించుట కొరకు మరణించారనివి ఫాదర్ కస్పార్ తెలిపారు. ఈ సందర్భంగా క్రైస్తవులు శిలువ యాత్ర చేపట్టారు. అత్తలూరు గ్రామంలో పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. నీవు నేను చేసిన పాపములకు ప్రభువైన యేసు శిలువలో మరణించి మనకు రక్షణ కల్పించాలని ఫాదర్ తెలిపారు. అనంతరం ఉపవాస ప్రార్థన ముగించుకొని ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. సిలువలో ఏసుప్రభు పరికరా ఏడు మాటలు ఒక్కొక్కరి ద్వారా పలికించారు.

## ఘనంగా గుడ్ ఫ్రైడే....



సఖినేటిపల్లి నివాస్ న్యూస్ ప్రతినిధి డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, సఖినేటిపల్లి మండలం అంతర్వేది గ్రామంలో ఐ పి సి చర్చ నందు గుడ్ ఫ్రేడే ఘనంగా నిర్వహించారు. క్రైస్తవ మత విశ్వాసం ప్రకారం యేసుక్రీస్తు శుక్రవారం సిలువ వేయబడ్డాడు. యేసు క్రీస్తు మరణిస్తే శుభ శుక్రవారం లేదా గుడ్ ఫ్రైడే గా పిలుస్తారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా మండలంలో అన్ని ప్రార్థనామందిరంలో అంతర్వేది ఇండియన్ పెంతుకొస్తూ చర్చి నందు గీతాలాపన చేశారు. చర్చి పాస్టర్ యం.సిరిల్, కె. యేసయ్యా, పెద్దలు మహిళలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

## క్రీస్తు మార్గం అందరికీ ఆచరణీయం... శాసనసభ్యులు ఏం ఏం కొండయ్య




నివాస్ న్యూస్ ప్రతినిధి చీరాల క్రీస్తు మార్గం అందరికీ ఆచరణీయమని చీరాల శాసనసభ్యులు ఎం ఎం కొండయ్య అన్నారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా పట్టణంలోని లూథరన్ చర్చి జేజేపేట, విజిలిపేట నూతన చర్చ్ నందు గుడ్ ఫ్రైడే ప్రార్ధన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరుణామయుడైన ఏసు ప్రభువును శిలువ వేసిన రోజు ఈస్టర్ పండుగని, తరువాత గుడ్ ఫ్రైడే రోజు ఆయన పునరుజ్జీవించిన రోజు ఈ రెండూ మానవాళి చరిత్రను మలుపులు తిప్పిన ఘట్టాలు అని అన్నారు. జీసస్ మహాత్యాగానికి గుర్తు గుడ్ ఫ్రైడే అన్నారు. మానవాళి పట్ల ప్రేమ, నిస్సహాయుల పట్లకరుణ, శత్రువుల పట్ల క్షమ,ఆకాశమంతటి సహనం, అవధులు లేని త్యాగం, ఇవి క్రీస్తు జీవితం మానవాళికి ఇచ్చిన సందేశం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా క్రైస్తవ సోదరులకు గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి వారి ఆలయ ప్రతిష్ట కు ఆహ్వానము.,..





మలికిపురం నివాస్ న్యూస్ ప్రతినిధి డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, మలికిపురం గ్రామంలో ఎత్తు వంతెన వద్ద శ్రీ హరిహరసుత అయ్యప్ప స్వామివారి నూతన ఆలయప్రతిష్ఠా మహోత్సవ ఆహ్వాన పత్రికలను పర్యాటక, సంస్కృత, సినిమాటోగ్రాఫ్ శాఖామాత్యులు కందుల దుర్గేష్ కు, ప్రముఖ పారిశ్రామికవేత్త అల్లూరి మాధవ వర్మ కు ఆహ్వాన పత్రికలు అందజేసి, ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మార్క్ ఫేడ్ డైరక్టర్ గుండుభోగుల నరసింహరావు, నీటి సంఘ అధ్యక్షులు ఆకన బాబ్జీ నాయుడు, పి సత్యనారాయణ, సాయి నరసింహ, నాగ భూషణం కమిటీ సభ్యులు ఆహ్వానం పలికినారు.

## మిట్టల్ క్యాప్టివ్ పోర్ట్ కు రాష్ట్ర మంత్రివర్గం ఇచ్చిన అనుమతులు రద్దు చేయాలి : సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కె లోకనాథం



నక్కపల్లి(అనకాపల్లి) నివాస్ న్యూస్ ప్రతినిధి నక్కపల్లి మండలం,డి ఎల్ పురం ప్రాంతంలో మిట్టల్ స్టీల్ ప్లాంట్ క్యాప్టివ్ పోర్ట్ ఏర్పాటు చేసుకోవడానికి ఈనెల 3 వ తేదీన రాష్ట్ర మంత్రి వర్గం తెలిపిన ఆమోదాన్ని వెంటనే ఉపసంహరించు కోవాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కె.లోకనాథం డిమాండ్ చేశారు. డి ఎల్ పురం ప్రాంతంలో పోర్ట్ ఏర్పాటు చేసే ప్రాంతాన్ని శుక్రవారం ఆయన స్థానిక సిపిఎం నాయకులు, మత్స్యకారులతో కలిసి పరిశీలించారు. అనంతరం డి ఎల్ పురం గ్రామంలో మత్స్యకారులతో మాట్లాడారు. మత్స్యకారులు తమ సమస్యలను లోకనాథం దఅష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా కె.లోకనాథం మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి వర్గం ఏకపక్షంగా మిట్టల్ స్టీల్ ప్లాంట్ కు డిఎల్ పురం ప్రాంతంలో క్యాప్టివ్ పోర్ట్ ఏర్పాటు చేసుకోవడానికి అనుమతులు ఇవ్వడం పూర్తిగా చట్టవుల్లంగనే అవుతుందన్నారు. ఈ ప్రాంతంలో మత్స్యకారుల అభిప్రాయం, జీవనోపాధిని, మనోభావాలను దఅష్టిలో పెట్టుకోకుండా, ప్రభుత్వం ఏకపక్షంగా కార్పొరేట్ కంపెనీకి 2. 9 కిలోమీటర్ల సముద్ర తీరాన్ని అప్పగించి పోర్టు ఏర్పాటుకు అనుమతులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు వెల్లడించారు. బంగారయ్యపేట, డి.ఎల్.పురం, అమలాపురం, బోయపాడు, రాజయ్యపేట గ్రామాలలో నివసిస్తున్న మత్స్యకారులు సముద్రంలో చేపలు వేట సాగిస్తూ జీవనం సాగిస్తున్నారని, మిట్టల్ క్యాప్టివ్ పోర్టు ఏర్పాటు చేయడం వల్ల మత్స్యకారులు వేట చేయడానికి అవకాశం లేకుండా పోతుందని, దీనివల్ల మత్స్యకారులు తీవ్రంగా నష్టపోయి ఉపాధి కోల్పోయి రోడ్డును పడతారని ఆవేదన వ్యక్తం చేశారు. మత్స్యకారుల జీవన విధానాన్ని దఅష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మిట్టల్ స్టీల్ ప్లాంట్ కు పోర్ట్ ఏర్పాటు చేసుకోవడానికి ఇచ్చిన అనుమతులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే డెక్కన్, హెటిరో రసాయన మందుల కంపెనీలు విడుదల చేసే వ్యర్థ రసాయన జలాలు సముద్రంలో కలవడంతో, ఈ ప్రాంతంలో మత్స్య సంపద నశించిపోయి వేట సాగక మత్స్యకారులు వలసలు పోతున్నారని,ఇప్పుడు శాశ్వతంగా మత్స్యకారులకు వేట లేకుండా చేసి సముద్ర తీరాన్ని దూరం చేసి వారి జీవన ఉపాధిని దెబ్బతీయడం కోసం ప్రభుత్వం క్యాప్టివ్ పోర్ట్ ఏర్పాటుకు అనుమతులు ఇచ్చింది అనేది బహిర్గతమన్నారు. అభివఅద్ధి, పరిశ్రమలు , పోర్టు లు పేరుతో పేదల భూములు ,సముద్ర తీరాన్ని కార్పొరేట్ కంపెనీలకు రాష్ట్ర ప్రభుత్వం ధారాదత్తం చేస్తుందని, ఈ విధంగా చేయడం వలన రాష్ట్ర ప్రయోజనాలకు ,దేశ రక్షణకు తీవ్రంగా విఘాతం కలుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే మత్స్యకారుల జీవనోపాధిని, వారి యొక్క భవిష్యత్తును దఅష్టిలో పెట్టుకొని డిఎల్ పురం ప్రాంతంలో మిట్టల్ స్టీల్ ప్లాంట్ కు పోర్ట్ ఏర్పాటు కొరకు ఇచ్చిన అనుమతులను రద్దు చేయాలని కోరారు. మత్స్యకారుల జీవన ఉపాధి కొరకు డిఎల్ పురం, బోయపాడు ప్రాంతాలలో ఫిషింగ్ జెట్టీలు, ఫిష్ లాండింగ్ సెంటర్ లు ఏర్పాటు చేయాలన్నారు. అర్హత కలిగిన మత్స్యకారులకు వేట నిషేధ కాలానికి సంబంధించి 2 సంవత్సరాలకు గాను మత్స్యకార భరోసా 40 వేల రూపాయలను వెంటనే చెల్లించి, కూటమి ప్రభుత్వం తమ హామీని, నిజాయితీని నిరూపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి జి కోటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం అప్పలరాజు, మండల కార్యదర్శి ఎం రాజేష్ ,డిఎల్ పురం సర్పంచ్ కిల్లాడ రామకృష్ణ , బొబ్బిలి,దేవుళ్ళు, చిరంజీవి, తాతాజీ ,బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఉప వర్గీకరణకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలపడం హర్షణీయం. తెదేపా హెచ్ ఆర్ డి సభ్యుడు నేదునూరి వీర్రాజు



అమలాపురం నివాస్ న్యూస్ ప్రతినిధి :డాక్టర్ బిఆర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం ఐ.పోలవరం మండలం మురముళ్ళ గ్రామంలో ముమ్మిడివరం నియోజవర్గం తెలుగుదేశం పార్టీ యస్సీసెల్ అద్యక్షులు చెయ్యేటి శ్రీనుబాబు అద్యక్షతన పాత్రికేయ మిత్రుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అతిదిగా వచ్చిన హెచ్ ఆర్ డి సభ్యుడు నేదునూరి వీర్రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో షెడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణ చేపట్టి ఇది మంచి ప్రభుత్వం అని దళిత సమాజిక వర్గాలచేత ప్రసంసలు పొందుతున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని వీర్రాజు అన్నారు. షేడ్యూల్డ్ కులాల ఉప వర్గీకరణ విషయంలో వైసిపి పార్టీలో ఉన్న మాదిగలు మాదిగ జాతికి జరిగే మేలు అడ్డుకునేందుకు జగన్ మోహనరెడ్డి, సజ్జల రామకృష్ణా రెడ్డి ఏది మాట్లాడమంటే అది మాట్లాడే వైసిపి మాదిగ నాయకులను మాదిగ జాతి అసహ్యించుకుంటుందని గతంలో వైసిపి ప్రభుత్వం అయిదు సంవత్సరాల కాల వ్యవదిలో యస్సీ ఉప వర్గీకరణ విషయం ఇక్కసారంటే ఒక్కసారి కుడా జగన్ మోహనరెడ్డితో చర్చించలేని వైసిపి మాదిగ నేతలారా కూటమి ప్రభుత్వంలో మాదిగ జాతికి జరుగే మేలు అడ్డుకునే ప్రయత్నాలు చెయ్యడం సిగ్గుచేటని మీ నాయకుడు జగన్ యస్సీలకు ఎప్పుడూ న్యాయం చెయ్యడు, యస్సీలంటే మీ నాయకుడు జగన్ మోహనరెడ్డికి అసహ్యం అని యస్సీలను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకోవడమే అని అందుకు ఉదాహరణ కరోనా సమయంలో మాస్క్ అడిగిన డాక్టర్ సుధాకర్ హత్య మొదలుకొని వరప్రసాద్ శిరోముండనం, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో మీ ఎమ్మెల్సీ అనంత బాబు తన కారు డ్రైవర్ దళితసామాజిక వర్గానికి చెందిన సుబ్రహ్మణ్యంను కిరాతకంగా చంపి అనంతబాబు కారులోనే శవాన్ని డోర్ డెలివరీ చేసిన వ్యక్తి అనంతబాబు ను ఇంత వరకూ పార్టీనుంచి బహిష్కరించడంకానీ ఎమ్మెల్సీగా సస్పెండు చెయ్యడం కానీ చెయ్యని దుర్మార్గమైన నాయకత్వంలో పని చేసిన వైసిపి దళిత ప్రజాప్రతినిదులైన మీరు ఏరోజైనా జగన్ మోహనరెడ్డిని జాతికి జరుగుతున్న అన్యాయంపై ప్రశ్నించారా? మీరా వర్గీకరణపై మాట్లాడేది సిగ్గుండాలని అని వీర్రాజు ఎద్దేవా చేసారు.

చంద్రబాబు నాయుడు దళితులో ఉండబడే ఏ వర్గానికీ కుడా అన్యాయం జరగకూడదని జనాభా ధామాషా ప్రకారం యస్సీ రిజర్వేషన్లు సమాన పంపిణీ చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు చంద్రబాబు నాయుడు కి ఉపముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ గారికి ఐ.టి, విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ బాబు కి సమావేశం కృతజ్ఞతలు తెలుపుతూ భవిష్యత్తులో మాదిగ సామాజికవర్గం చిరకాలవాంచ 30 సంవత్సరాల సుదీర్ఘ నిరీక్షణ నెరవేర్చిన కూటమి ప్రభుత్వానికి యావత్తు మాది సామాజికవర్గం అండగా నిలిచి కూటమి నాయకత్వాన్ని బలపర్చాలని వీర్రాజు కోరారు.

గతంలో రాజీవ్ రంజాన్ మిశ్రా ఇచ్చిన నివేదిక, దానిపై మంత్రుల కమిటీ ఇచ్చిన నివేదికపై కేబినెట్ చర్చించింది. వీటి ప్రకారం 200 పాయింట్ల రోస్టర్ అమలుకు నిర్ణయించిందని ఒక ప్రకటనలో తెలిపారు.

త్వరలో విడుదల చేయనున్న డీఎస్సీ నోటిఫికేషన్ తోనే విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు సమానంగా అందేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది.అన్ని జిల్లాల్లో ఈ ఆర్డినెన్స్ అసులల్లోకిం వస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసింది.దళితులు, గిరిజనులను షెడ్యూల్డ్ కులాలు, షెడ్యల్డ్ తెగలుగా గుర్తించి సమాన అవకాశాలను అందించే లక్ష్యంతో రాజ్యాంగం ఆర్టికల్ 16(4)తో రిజర్వేషన్లను తీసుకువచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ఎస్సీ వర్గీకరణ వివాదం మొదలైంది. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో షెడ్యూల్డ్ కులాల్లో సంఖ్యాపరంగా మాల, మాదిగలు ఎక్కువగా ఉన్నారు. 2001 జనగణన ప్రకారం, ఆంధ్రప్రదేశ్ లోని షెడ్యూల్డ్ కులాల్లో 49.2 శాతం మాదిగ, మాలలు41.6 శాతం ఉన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఎస్సీ జనాభా 1,38,78,078 మంది. వీరిలో మాదిగలు 67,02,609 కాగా, మాలలు 55,70,244. మాదిగల జనాభా మాలలకంటే 11,32,365 మంది ఎక్కువ. 1994 లో ఎస్సీ వర్గీకరణ లక్ష్యంగా జులై 7న ప్రకాశంజిల్లా ఈదుమూడి గ్రామంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి పద్మశ్రీ మంద కృష్ణమాదిగ గారి నేతృత్వంలో (ఎంఆర్పీఎస్) ఏర్పాటైంది. 1997 లో ఏ,బీ,సీ,డీగా వర్గీకరణ

అప్పటి తెలులుగుదేశం ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు షెడ్యూల్డ్ కులాల మధ్య నెలకొన్న సామాజిక అసమానతలను అధ్యయనం చేసేందుకు 1996 సెప్టెంబర్ 10న రామచంద్రరాజు కమిషన్ ను అప్పటి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. 1997 మే లో రామచంద్రరాజు కమిషన్ తన నివేదికను సమర్పించింది. 1997లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో ఈ డిమాండ్ కు అనుకూలంగా తీర్మానం చేశార అప్పటి ఉమ్మడి ఆంద్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు గారు1997 జూన్ 6న ప్రభుత్వం జీవో ద్వారా షెడ్యూల్డ్ కులాల కోటాను వర్గీకరించింది. ఈ జీవో ప్రకారం ఎస్సీలను ఏ,బీ,సీ,డీ గ్రూపులుగా వర్గీకరించారు.

ఎస్సీ, ఎస్టీ వర్గీకరణపై సుప్రీం కోర్టు గతేడాది జులైలో సంచలన తీర్పు వెలువరించింది. వర్గీకరణ చెల్లుబాటుపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలో ఏడుగురు న్యాయమూర్తులతో ధర్మాసనం విచారణ చేపట్టింది. విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ల కోసం ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ అవసరమని ధర్మాసనం తుది తీర్పు ఇచ్చింది. ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు ఆమోదం తెలపడంతో రాష్ట్రంలో అమలు చేయాలని సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రంలోని ఎస్సీల స్థితిగతుల అధ్యాయనానికి 2024 నవంబర్ 15న రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రా అధ్యక్షతన ఏకసభ్య కమిషన్ను కూటమి ప్రభుత్వం నియమించింది. కమిషన్ రాష్ట్రంలోని 13 జిల్లాల్లో పర్యటించి ఆయా వర్గాల నుంచి అభిప్రాయాలు స్వీకరించారు. సిద్ధం చేసిన నివేదికను 2025 మార్చి 10న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ కు అందించారు.

ఎస్సీ ఉపకులాల్లో సమన్యాయం కోసం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు వర్గీకరణ చేశాం.

2011 జనాభా లెక్కల ప్రకారం ప్రాతిపదికన రాష్ట్రం యూనిట్గా అమలు చేయాలని నిర్ణయించాం.

జనాభా వెనుకబాటుతనం ఆధారంగా ఎస్సీలకు ఉన్న 15 శాతం రిజర్వేషన్లను ఉపకులాల వారీగా వర్తింపజేయాని సిఫారసు చేశారు.

'రోస్టర్ లో 200 పాయింట్ల విధానం తీసుకున్నాం దీని ప్రకారం మొదటి 100 పోస్టుల్లో రెల్లి ఉపకులాలకు 1, మాదిగ ఉపకులాలకు 6, మాల ఉపకులాలకు 8 చొప్పున పోస్టులు వస్తాయి.

రెండో 100 పోస్టుల్లో రెల్లి ఉపకులాలకు 1, మాదిగ ఉపకులాలకు 7, మాల ఉపకులాలకు 7 చొప్పున పోస్టులు వస్తాయి. దీనివల్ల రోస్టర్ లో అందరికీ న్యాయం జరుగుతుంది.

మొత్తంగా 59 ఉప కులాలకూ సామాజిక న్యాయంచేసిన కూటమి ప్రభుత్వానికి మాల మాదిగ రెల్లి సామాజిక వర్గాలు పట్టం కట్టాలని వీర్రాజు కోరారు.

ఈ సమావేశంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ యస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి సత్తాల ప్రసాద్, ముమ్మిడివరం మార్కెట్ యార్డ్ వైస్ చైర్మెన్ వీది లోవరాజు, బడుగు సాయి,చుట్టుగుళ్ళ అన్నవరం,

వీది నాగభూషణం, చుట్టుగుళ్ళ దాసు,మందపల్లి దొరబాబు,ఉందుర్తి మోహనరావు,లంక వెంకటేశ్వరరావు, పెదపూడి రుక్మిణి, వరలక్ష్మి తదితుర్లు ఈ పాత్రికేయమిత్రుల సమావేశంలో పాల్గొన్నారు.

## పశ్చిమ బెంగాల్ లో హిందువుల మీద దాడులను తీవ్రంగా ఖండిస్తున్నాము : శివసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వినోదుల నరసింహారావు..



గుంటూరు నివాస్ న్యూస్ ప్రతినిధి గుంటూరులో ని రాష్ట్ర కార్యాలయంలో విలేకరుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్లోని హిందువుల నే లక్ష్యంగా చేస్తూ జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తూనమని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సత్వరంగా స్పందించి దాడులకు గురైన హిందువులకు ఆశ్రయం కల్పించాలని అదేవిధంగా ఎమర్జెన్సీ ప్రకటించి సత్వర వైద్య సహాయాన్ని అందించాలని కోరారు. పశ్చిమ బెంగాల్లోని ముషిరాబాద్ లో మైనార్టీలుగా ఉన్న హిందువుల మీద దాడులు గురించి దేశంలో ఉన్న హిందువుల అంతా ఏకమై వారికీ మద్దతుగా నిలవాలని పిలుపినిచ్చారు. వందకోట్ల ఉన్న హిందూ దేశంలో హిందువుల పై దాడులు జరగడం మనసు కలత చెందిందిన్నారు. సెక్యులర్లు గా ఉన్న పార్టీలన్నీ మరియు సామాజికవేత్తలు హిందువుల పై దాడులు జరుగుతుంటే నోరు మెదపరేంటని వారి యొక్క సిద్ధాంతాలను ఖండిస్తున్నామని ఇలాంటి సంఘటనను దృష్టిలో పెట్టుకొని భారతదేశంలో ఉన్న హిందువులకు రక్షణగా కొత్త చట్టాలు కల్పించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రక్షణగా నిలవాలని బెంగాల్ లో రాష్ట్రపతి పాలన విధించాలని శివసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వినోదుల నరసింహారావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గోవింద్ సింగ్ , మండల స్థాయి నాయకులు మరియు హిందూ సంఘాలు కార్యకర్తలుపాల్గొన్నారు.

## గుడ్ ఫ్రైడే సందర్భంగా ప్రార్థన కార్యక్రమంలో పాల్గొన్న అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి



కొత్తపేట నివాస్ న్యూస్ ప్రతినిధి ఈ పవిత్ర గుడ్ ఫ్రైడే రోజున అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి గారు రావులపాలెం బేతెస్థా ప్రార్థన మందిరంలోని కార్యక్రమంలో పాల్గొన్నారు . అనంతరం ఆయన మాట్లాడుతూ యేసు క్రీస్తు చేసిన గొప్ప త్యాగాన్ని స్మరించుకున్నారు. త్యాగం, క్షమ, ప్రేమ అనే విలువలను మన జీవితం లో అమలుపరచుకుందాం , సమాజ సేవలో కృషి చేస్తూ ప్రతీ ఒక్కరికి శాంతి మరియు నమ్మకాన్ని పంచే మార్గంలో ముందుకు సాగుదాం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కర్రి నాగిరెడ్డి కర్రి గోవింద కృష్ణారెడ్డి సత్తిరెడ్డి రామారెడ్డి కొవ్వూరి సుధాకర్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు సందర్భంగా అన్నప్రసాద వితరణ



భీమవరం నివాస్ న్యూస్ ప్రతినిధి గత ఆరు సంవత్సరాలుగా దాతలు, భక్తుల సహకారంతో ప్రతి శుక్రవారం పేదల ఆకలి తీర్చడానికి మావుళ్ళమ్మ సేవాసమితి ఆధ్వర్యంలో అన్న సమారాధన నిర్వహిస్తున్నామని సేవాసమితి కార్యదర్శి రేవూరి గోగురాజు తెలిపారు. శుక్రవారం చిరంజీవి దూది ధనుంజయ్ పుట్టినరోజు సందర్భంగా వారి అమ్మమ్మ ,తాతయ్య లు సూరాబత్తుల లక్ష్మీ దుర్గ ,హరీష్ ల సౌజన్యంతో 1500 మందికి సమారాధనలో అన్నప్రసాదాలు అందించామని సమితి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమితి గౌరవాధ్యక్షులు పంజా లక్ష్మణరావు, కోశాధికారి మొదలవలస నాగేశ్వరరావు, కోరసిక వెంకటేశ్వరరావు, కొండేపూడి గణపతి, అల్లు శ్రీనివాసులు పాల్గొన్నారు

## నందిగామ ఎన్నికల సన్నద్ధం



ఎన్టీఆర్ జిల్లా నివాస్ న్యూస్ ప్రతినిధి ఈరోజు రెవెన్యూ డివిజన్ అధికారి కె. బాలకృష్ణ ఆధ్వర్యంలో అన్ని పార్టీ ల పొలిటికల్ మీటింగ్ జరిగింది. కేంద్ర ఎన్నికల సంఘం ప్రతినెల పొలిటికల్ లీడర్స్ తో సమావేశం నిర్వహించి ఓట్లు చేర్పింపుగాని అదే విధంగా ఇతర బూత్ ల సమస్యలు, ఎలా పరిష్కారం చేయాలనే విషయాలపై చర్చించటం కొరకు సమావేశం నిర్వహించడం జరిగింది. నూతన ఓట్లు చేర్పింపు జూన్ మొదటి వారంలో అన్ని కళాశాలలో నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. వచ్చే సంవత్సరం స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా ఇప్పటినుండే ఎన్నికల జాబితాలపై కసరత్తు మొదలు పెట్టామని తెలిపారు. ఈ సమావేశంలో వచ్చిన పొలిటికల్ లీడర్ లు వాళ్ళ అభిప్రాయాలు చర్చించి నివేదిక రూపంలో కేంద్ర ఎన్నికల సంఘానికి పంపించడం జరుగుతుందని ఆర్డీఓకే బాలకృష్ణ తెలిపారు.

## పోల్‌రాజ్ కెనాల్‌కు తాగునీరు విడుదల



ముదినేపల్లి :నివాస్ న్యూస్ ప్రతినిధి తాగునీటి కష్టాలను గట్టెక్కించేందుకు ప్రభుత్వం కాలువలకు నీరు విడుదల చేసింది. మండలంలో ప్రధాన పంటకాల్వల్లో ఒకటైన పోలరాజ్ పంట కాలువకు అధికారులు తాగునీరు విడుదల చేశారు. గుడ్లవల్లేరు లాకుల నుంచి పోల్‌రాజ్ కాలువకు బుధవారం నీరు విడుదల చేసినప్పటికీ శుక్రవారం నాటికి పూర్తిస్థాయిలో కాలువలో నీరు ప్రవహిస్తుంది. నెల రోజుల అనంతరం కాలువలకు నీరు విడుదల చేయడంతో మంచినీటి చెరువులు నింపుకునేందుకు అధికారులు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేశారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో మంచినీటి చెరువులు అడుగంటాయి. చాలా గ్రామాల్లో ఇప్పటికే మంచినీటి చెరువుల్లో నీరు కనిష్ట స్థాయికి పడిపోవడంతో తాగు, వాడుక నీటి కష్టాలు ప్రజలకు తప్పడం లేదు. ఇదీలా ఉండగా మరోవైపు కాలువల వెంబడి ఉన్న చేపల చెరువు రైతులు మోటర్లు ఏర్పాటు చేసుకుని తాగునీటిని చేపల చెరువులకు మళ్లించేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఏమాత్రం అవకాశం దొరికిన తాగునీటిని ఆక్వా చెరువులకు మళ్లించేందుకు ప్రయత్నాలు చేసుకుంటున్నారు.

## గ్రామ స్థాయి ఉద్యోగులుగా గుర్తించాలి



ఆలమూరు :నివాస్ న్యూస్ ప్రతినిధిఉపాధి హామీ చట్టంలొ పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ లను గ్రామస్థాయి ఉద్యోగులుగా గుర్తించాలంటూ ఎంపిడిఒ ఎ.రాజుకు మండల పరిషత్ కార్యాల యంలో శుక్రవారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడిచిన 19 ఏళ్లుగా గ్రామాలలో ఫీల్డ్ అసిస్టెంట్లుగా పనిచేస్తున్న తమను గ్రామ పంచాయతీ సిబ్బందిగా క్రమబద్ధీకరించాలన్నారు. మండలం యూనిట్ గా తీసుకుని అంతర్గత బదిలీలు చేపట్టడం ద్వారా స్థానిక ఒత్తిడిలను అధిగమించి మరింత సమర్థవ ంతంగా పనిచేసేందుకు వీలు కల్పించాలన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లకు ఎఫ్‌టిఇ ఇచ్చి పూర్తిస్థాయి హెచ్‌ఆర్ పాలసీ, హెల్త్‌కార్డు, ప్రమాద బీమా, గ్రాట్యుటి వంటి సంక్షేమ పథకాలను అమలు చేయాలన్నారు. విధి నిర్వహణలో మరణించిన ఫీల్డ్ అసిస్టెంట్ ల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు అవకాశం ఇవ్వడంతో పాటు, రూ.10 లక్షల నష్టపరిహారం అందించాలన్నారు. 2016-19 సంవత్సరాల మధ్య కాలంలో ఎన్‌ఆర్‌ఇజిఎస్ లో పనిచేస్తున్న అన్ని కేటగిరీల ఉద్యోగులకు జీతాలు పెరిగాయని, ఫీల్ అసిస్టెంట్లకు మాత్రం పెరగలేద న్నారు. మాకు కూడా అదే స్థాయిలో జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. విద్యాఅర్హతల ఆధారంగా కంప్యూటర్ ఆపరేటర్లుగా, టెక్నికల్ అసిస్టెంట్గా పదోన్నతి కల్పించాలని వారు కోరారు. పై డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎంపిడిఒకు అందజేశామని ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిధి ఫీల్ అసిస్టెంట్లు పెద్దిరాజు, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెనూ సక్రంగా అందించాలి



రాజవొమ్మంగి (అల్లూరి సీతారామరాజు జిల్లా) నివాస్ న్యూస్ ప్రతినిధిప్రభుత్వ వసతిగృహాల్లో ఉంటున్న విద్యార్థులకు సిబ్బంది సక్రమంగా మెనూ అందజేయాలని, వారి ఆరోగ్య, యోగక్షేమాలు నిరంతరం పర్యవేక్షించాలని రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి అన్నారు. మండలంలోని అమీనాబాద్ గిరిజన సంక్షేమ బాలికోన్నత ఆశ్రమ పాఠశాలను ఆకస్మిక తనఖీ నిర్వహించారు. పాఠశాల రిజిస్టర్లు, స్టాక్ రూము, పాఠశాల పరిసరాలు పరిశీలించారు. దూసరిపాము, విద్యార్థినులతో మాట్లాడారు, వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకుని సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే తమకు తెలియజేయాలని సూచించారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. పాఠశాల, వసతి గృహ సిబ్బందికి పలు సూచనలు చేశారు.

ఎమ్మెల్యే సచివాలయాల ఆకస్మిక తనిఖీ

మండలంలోని రాజవొమ్మంగి 1.2. దూసరపాము, అమీనాబాద్,జడ్డంగి తదితర సచివాలయాలను ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి బుధవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. రికార్డులు పరిశీలించారు, సచివాలయాల్లో అందుబాటు లేని సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిరీషదేవి మాట్లాడుతూ. విధుల్లో అలసత్వం వహిస్తే సహించేది లేదని, సచివాలయ సేవలు ప్రజలకు పారదర్శకంగా అందించాలని,సిబ్బంది సమయపాలన పాటించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమం ఆమె వెంట టిడిపి రంపచోడవరం నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయభాస్కర్. ఏఎంసీ చైర్మన్ లోతా లక్ష్మణరావు,సర్పంచ్ గొల్లపూడి రమణి,టిడిపి మండల అధ్యక్షులు జి పెద్దరాజు,టిడిపి నాయకులు గణజాల తాతారావ్,గంగాధర్.బి అనుదీప్,పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ నేతని పరామర్శించిన గిద్దలూరు శాసనసభ్యులు

ప్రకాశం నివాస్ న్యూస్ ప్రతినిధిటీడీపీ నాయకుడిని పరామర్శించిన గిద్దలూరు శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి సోదరుడు ముత్తుముల క్రిష్ణ కిషోర్ రెడ్డి అర్ధవీడు మండలం పోతురాజు టూర్ గ్రామంలో ఇటీవల కాలు ఫ్యాచర్ అయ్యి విశ్రాంతి తీసుకుకుంటున్న టీడీపీ నాయకుడు రామలింగయ్యని పరామర్శించారు. పార్టీ తనకు ఎప్పటికి అండగా ఉంటుంది అని క్రిష్ణ కిషోర్ రెడ్డి ఈ సందర్భంగా రామలింగయ్యకు భరోసా ఇచ్చారు.

## గోశాల వ్యవహారంపై వైసీపీ తప్పుడు ప్రచారాలు మానుకోవాలి

### తిరుమల ప్రతిష్ఠ దెబ్బతీసే విధంగా వైసీపీ వ్యవహరిస్తోంది

### ఎన్డీయే ప్రభుత్వంలో తిరుమలకు పూర్వ వైభవం : ఎమ్మెల్యే సత్యానందరావు



కొత్తపేట నివాస్ న్యూస్ ప్రతినిధి గోశాల వ్యవహారంపై వైసీపీ నాయకులు తప్పుడు ప్రచారాన్ని మానుకోవాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు హెచ్చరించారు. రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద జరిగిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే సత్యానందరావు,ఆకుల రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గోశాలలో గోవులు మరణించకపోయినా మరణించినట్టు రాద్ధాంతం చేయడం సరికాదని,నిజాలను బయట పెడతామని వెళ్లి రోడ్డుపై బైఠాయించడమేంటని మండిపడ్డారు. టిటిడి గోశాలలో గోవులు మృతి చెందాయని వైసిపి నేత, టిటిడి మాజీ చైర్మన్ భూమా కరుణాకర్ రెడ్డి తప్పుడు ప్రచారమని,తిరుమల లో వైసిపి హయంలో జరిగిన అక్రమాలను,అపాచారాలను సరిదిద్ది తిరుమల పవిత్రను కూటమి ప్రభుత్వం కాపాడుతోందని తెలిపారు. కూటమి ప్రభుత్వానికి, టిటిడి పాలక మండలి కి వస్తున్న మంచిపేరుచూసి ఓర్వలేక వైసీపీ రోజుకో వివాదాన్ని సృష్టిస్తోందని,నాడు వైసిపి ప్రభుత్వం వీఐపీ సేవలో తరిస్తే నేడు కూటమి ప్రభుత్వం సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తుందని అన్నారు. భూమన కరుణాకరరెడ్డికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే తిరుమలలో సర్వ దర్శనం చేసుకొని బయటకు వచ్చిన భక్తులను అడిగితే ఎవరి పాలనలో తిరుమల ఎలా ఉందో భక్తులే చెపుతారని,వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్న ఐదు సంవత్సరాల కాలంలో తిరుమల తిరుపతి దేవస్థానాన్ని భ్రష్టు పట్టించింది. ఆఖరకు భక్తులు పరమ పవిత్రంగా భావించే లడ్డు తయారీలో కూడా కల్తీ నెయ్యిని వాడిందని గుర్తు చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తిరుమల దేవస్థానము పవిత్రతను కాపాడటానికి, సామాన్య భక్తులను మెరుగైన సేవలు అందించడానికి అనేక చర్యలు తీసుకుందని వివరించారు. వైసిపి ప్రభుత్వం హయంలో జరిగిన అక్రమాలపై విచారణ కారణంగా నాడు వారు చేసిన అరాచకాలు బయటకు వస్తున్నాయి. వాటి నుండి దృష్టి మార్చడానికి టిటిడి మాజీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి టిటిడి గోశాలలో గోవులు మృతి చెందాయని దృష్ప్రచారం చేస్తున్నారని ఎమ్మెల్యే సత్యానందరావు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో విల్లా మారుతీ, కొప్పిశెట్టి ప్రసాద్, బొక్క ప్రసాద్, బోడపాటి మారుతీ, మజ్జి తరుణ్, జక్కంపూడి బాలాజీ,కముజు వర ప్రసాద్,దంగేటి సాయి మరియు తదితరులు పాల్గొన్నారు.

## భార్య మీద అనుమానంతో గొంతు కోసిన కసాయి భర్త..





క్రోసూరు నివాస్ న్యూస్ ప్రతినిధి సత్తెనపల్లి ప్రభుత్వ ఆసుపత్రి నుంచి బాధితురాలు తరుపున బంధువులు తెలిపిన వివరాలు ప్రకారం .. భార్య మీద అనుమానంతో గొంతు కోసిన భర్త. ఈ సంఘటన మండల కేంద్రమైన క్రోసూరు గ్రామం లోని చెంచు కాలనీ చోటు చేసుకుంది. క్రోసూరు మండలం క్రోసూరు గ్రామానికి చెందిన చెర్ల మల్లమ్మ (40) సోది చెప్పుకుంటూ జీవనం సాగిస్తున్నాది. తన భర్త శ్రీనివాసరావు దిష్టిబొమ్మలు అమ్ముకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. గత నెల రోజులుగా కుటుంబ కలహాల నేపథ్యంలో తన భర్త ప్రతి రోజు మద్యం సేవించి వచ్చిగొడవ పెట్టుకుని కొడుతున్నాడని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. శుక్రవారం ఉదయం 8 గంటల సమయంలో మద్యం సేవించి యధావిధిగా తనపై గొడవ పెట్టుకొని గడ్డం గీక్కునే బ్లేడు తో తన గొంతు కోశాడని బాధితురాలు తెలియజేసింది. చుట్టూ ప్రక్కల నివసిస్తున్న ప్రజలు ఈ సంఘటన తెలుసుకోని సత్తెనపల్లి ఏరియా వైద్యశాలకు తరలించారు. వైద్యులు ఆమెకు చికిత్స అందిస్తున్నారు. ఈ విషయం ను స్థానిక ప్రజలు పోలీసులకు సమాచారం అందించారు. స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## చలివేంద్రాలు ఏర్పాటు అభినందనీయం

### మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు





భీమవరంనివాస్ న్యూస్ ప్రతినిధివేసవిలో బాటసారుల కోసం మజ్జిగ చలివేంద్రాలను ఏర్పాటు అభినందనీయమని రాష్ట్ర పబ్లిక్‌అకౌంట్స్‌కమిటీచైర్మన్, ఎమ్మెల్యేపులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం జెపి రోడ్డులోని శ్రీపద్మావతి వెంకటేశ్వర స్వామి దేవస్థానం వద్ద శుక్రవారం ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించారు. ప్రతి ఏడాది వేసవిలో ప్రతిరోజు 40 లీటర్ల మజ్జిగ, మంచినీళ్ల చలివేంద్రం ఏర్పాటు గొప్ప విశేషమని అన్నారు. ఆలయ ధర్మకర్త చైర్మన్ మంతెన రామ్ కుమార్ రాజు, ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు మాట్లాడుతూ దంతులూరి జగన్నాధరాజు నాల్గొవ కుమార్తె స్వర్గీయ అల్లూరి సూరయమ్మ వేసవిలో బాటసారుల దాహార్తి తీర్చడానికి చలివేంద్రం నిమిత్తం 3.94 సెంట్లు భూదానం చేసారని, దాత ఆశయాల మేరకు వేసవిలో ప్రతిరోజు 40 లీటర్ల మజ్జిగ, మంచినీళ్ల ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు, జనసేన పట్టణ అధ్యక్షులు చెనమల్ల చంద్రశేఖర్, గంటా త్రిమూర్తులు, ఈవో దండు వెంకట కృష్ణంరాజు ఆలయ సిబ్బంది అర్చకులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలి

జీలుగుమిల్లి నివాస్ న్యూస్ ప్రతినిధిఇటీవల కురిసిన అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం అందించి ఆదుకోవాలని పోలవరం మాజీ ఎంఎల్ఎ తెల్లం బాలరాజు కోరారు. ఇటీవల కురిసిన వర్షాలకు మండలంలోని కామయ్యపాలెం, పి.అంకంపాలెం గ్రామాల్లో దెబ్బతిన్న మొక్కజొన్న, వేరుశనగ, పొగాకు, అరటి పంటలను ఆయన శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో పెట్టుబడి పెట్టి పండించిన పంటలు చేతికొచ్చే సమయానికి అకాల వర్షాలకు దెబ్బ తినడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.

# విజయవాడ ప్రకాశం బ్యారేజీ గురుంచి మీకు తెలుసా ?

విజయవాడ, నివాస్ న్యూస్ ప్రతినిధి ప్రకాశం బ్యారేజి విజయవాడ వద్ద, కృష్ణా నది పై నిర్మించిన బ్యారేజి. దీని పొడవు 1,223.5 మీటర్లు (4,014 అడుగులు)దీని నిర్మాణ బాధ్యతలు ఈస్ట్ ఇండియా కంపెనీ కాలంలో సర్ ఆర్థన్ కాటన్ చేపట్టాడు.దీని నిర్మాణ 1852 లో ప్రారంభమై 1855 లో పూర్తయింది.కృష్ణా,గుంటూరు జిల్లాలలోని కృష్ణా డెల్టా ప్రాంతానికి సాగునీటిని అందించే నీటిపారుదల ప్రాజెక్టు ఈ ప్రకాశం బారేజి.ఇప్పటి బారేజి 1952లో నిర్మించబడినా,అంతకు 100 సంవత్సరాల కిందటే -1853లో - కృష్ణా నది జలాలను వినియోగించుకోవడాన్ని ఉద్దేశించిన మొట్టమొదటి నిర్మాణం జరిగింది.అదే కాటన్ ఆనకట్ట. తెలుగుదేశంలో సర్ ఆర్థన్ కాటన్ నిర్మించిన రెండు ప్రముఖ ఆనకట్టలలో ఇది రెండోది.మొదటిది, గోదావరి నదిపై గల కాటన్ బారేజి. 1832,1833 లలో ఈ ప్రాంతంలో భయంకరమైన కరువు ఏర్పడింది.డొక్కల కరువు,నందన కరువు, గుంటూరు కరువు,పెద్ద కరువు గా పేరుపొందిన ఈ కరువు వేలాది మందిని పొట్టన పెట్టుకుంది. ఎక్కడ చూసినా శవాలగుట్టలే కనిపించేవి.దాదాపు 40% ప్రజలు ఈ కరువుకు బలయ్యారు.బ్రిటిషు ప్రభుత్వం పన్నుల రూపేణా రూ.2.27 కోట్లు నష్టపోయింది. ఇంత తీవ్ర కరువులోనూ కృష్ణానది ఎండిపోలేదు. అయినా ఆ నీటిని వాడుకునే మార్గం లేకపోయింది. ఈ పరిస్థితుల్లో కృష్ణ నీటిని సాగుకు వాడుకునే ఉద్దేశంతో నదిపై బెజవాడ (విజయవాడ) వద్ద ఆనకట్టను ప్రతిపాదించారు.ప్రతిపాదన కార్యరూపానికి రావడానికి మరో ఇరవై ఏళ్ళు పట్టింది.బెజవాడ వద్ద ఎడమ గట్టునగల ఇంద్రకీలాద్రి,కుడి గట్టున ఉన్న సీతానగరం మధ్య ఈ ఆనకట్ట నిర్మాణాన్ని ప్రతిపాదించారు. ఆనకట్ట నిర్మాణం 1853లో మొదలై,1854లో పూర్తయింది. 1132 మీ.పొడవు,4 మీటర్ల ఎత్తుతో అనకట్ట పైగుండా వరదనీరు



ప్రవహించేలా నిర్మించబడింది. రూ.1.49 కోట్లు ఖర్చయింది.10 ప్రధాన కాలువల ద్వారా సాగునీటి సరఫరా చేయడం మొదలుపెట్టారు.కాలువల నిర్మాణాన్ని కాటన్ శిష్యుడైన మేజర్ ఓర్ పర్యవేక్షించాడు. వంద సంవత్సరాలపాటు ఆనకట్ట ప్రజలకు వరప్రసాదమైంది.1952లో వచ్చిన వరదలకు అది కొట్టుకొని పోవడంతో మరో ఆనకట్ట ఆవశ్యకత ఏర్పడింది.పాత ఆనకట్ట కొట్టుకొని పోయిన వెంటనే కొత్త బారేజి నిర్మాణం మొదలయింది.పాత ఆనకట్టకు కొద్ది మీటర్ల ఎగువన బారేజిని నిర్మించారు.ఇసుక పునాదులపై నిర్మించిన ఈ బారేజి నీటి నియంత్రణకే కాక,24 అడుగుల వెడల్పుతో రోడ్డు,రోడ్డుకు రెండు వైపులా 5 అడుగుల వెడల్పుతో నడకదారి కలిగిఉంది.ఈ రోడ్డు చెన్నై,కోల్‌కతా జాతీయ రహదారిలో ఉంది.బారేజీకి తూర్పు,పడమరల్లోని కృష్ణా డెల్టా ప్రాంతంలోని 13.08 లక్షల ఎకరాలకు ఈ బారేజి నుండి సాగునీరు లభిస్తుంది. మహబూబ్‌నగర్ జిల్లా జూరాల వద్ద రాష్ట్రంలోకి ప్రవేశించి కృష్ణా జిల్లా నాగాయలంక,కోడూరు వద్ద రెండు పాయలుగా బంగాళాఖాతంలో కలిసే కృష్ణానదిపై చిట్టచివరి ఆనకట్ట ప్రకాశం బ్యారేజ్. విజయవాడకు ఎనలేని కీర్తి తెచ్చిపెట్టిన ఈ ఆనకట్ట తన 154 ఏళ్ల చరిత్రలో ఎన్నో సవాళ్లను అధిగమించింది.1832లో కృష్ణా తీరంలో కరవు వచ్చినప్పుడు నదిపై ఆనకట్ట కట్టాలనే ఆలోచన నాటి బ్రిటీష్ పాలకులకు వచ్చింది. సర్ ఆర్థర్ కాటన్ సారథ్యంలో,ఛార్లెస్ అలెగ్జాండర్ పర్యవేక్షణలో ఆనకట్ట నిర్మాణం 1852లో ప్రారంభమై 1855 మే 9న పూర్తైంది. 4014 అడుగుల పొడవుతో నిర్మించారు. దీనికి అయిన ఖర్చు రూ.1.4 కోట్లు. ఆయకట్టు 4.7 లక్షల ఎకరాలు.నీటి అవసరం పెరగడంతో 1893లో ఎత్తు మూడు అడుగులు పెంచారు. ఈ ఆనకట్ట వంద ఏళ్ల పాటు కచ్చితంగా సేవలందిస్తుందని కాటన్ అప్పట్లోనే ప్రకటించారని చెబుతుంటారు.1954 ఫిబ్రవరి 13 న మొదలైన బారేజి నిర్మాణం దాదాపు నాలుగేళ్ళలో పూర్తయింది. 1957 డిసెంబర్ 24 న బారేజిపై రాకపోకలు మొదలయ్యాయి.బారేజి నిర్మాణానికి రూ. 2.78 కోట్లు ఖర్చయింది.

# చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించండి

కోవూరు నివాస్ న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 18 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ లో కోవూరు రైతులు 500 కోట్ల రూపాయల టర్నోవర్ సాధించడం చాలా సంతోషంగా వుందన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి జిలా సాగునీటి సలహా మండలి సమావేశంలో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ 1 లక్షా 10 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించే సదరన్ ఛానల్, ఈస్ట్రన్ ఛానల్ మరియు పైడేరు ఎస్కేప్ ఛానల్ల షట్టర్లకు మరమత్తులు చేసి నీటి వృదాను అరికట్టాలని కోరారు. వ్యవసాయ రంగంలో నీరు పొదుపుగా వినియోగించాలన్నా.. నీటి దుర్వినియోగం అరికట్టాలన్నా.. క్షేత్ర స్థాయిలో నీటి పంపిణి చేసే లష్కర్ల వ్యవస్థను పటిష్టం చేయాల్సిన అవసరం వుందన్నారు. గత కోనేళ్ళుగా పెండింగ్ లో వున్న లష్కర్ల జీత భత్యాలు బకాయిలు సమస్యను ప్రభుత్వం దృష్టికి తెచ్చి పరిష్కరించాలని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ని కోరారు. గత ఆరేళ్లుగా ఆలనా పాలన లేక అస్తవ్యస్తమైన సాగునీటి రంగంలో నీటి సంఘాల ఎన్నికలు జరిపి సాగునీటి పంపిణీలో జవాబుదారితనానికి కృషి చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ఈ సందర్భంగా ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికయ్యాక తొలిసారిగా జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశమై విచ్చేసిన ప్రాజెక్ట్ కమిటీ అధ్యక్షులు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షులు, సాగునీటి సంఘ అధ్యక్షులకు కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి శుభాకాంక్షలు తెలియచేసారు. పెన్నా డెల్టా పరిధిలోని కోవూరు నియోజకవర్గంలో 1 లక్షా 90 వేల 3 మెట్రిక్ టన్నుల దిగుబడి సాధించిన కోవూరు రైతాంగానికి ఆమె అభినందించారు. కనిగిరి రిజర్వాయర్ ప్రధాన గేట్లు



పూర్తిగా పాడైపోయాయని వీలైనంత త్వరగా మరమత్తులు చేయించే దిశగా ప్రయత్నించాలని కోరారు. కనిగిరి రిజర్వాయర్ మరియు జాఫర్ సాహెబ్ కాలువ పరిధిలో రబి సీజన్లో సాగు చేసే దాదాపుగా 1 లక్షా 30 వేల ఎకరాలలో ఆయకట్టు చివరి ఎకరా వరకు సాగునీరు అందించాలని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఇరిగేషన్ అధికారులకు ఆమె విజ్ఞప్తి చేశారు. ఇరిగేషన్ అధికారులు, నీటి సంఘాల అధ్యక్షులు మరియు రైతులతో సమన్వయం చేసుకొని ప్రణాళికా బద్ధంగా నీటి పంపిణి చేసి నీటి వృదాను అరికట్టడంతో పాటు చివరి ఆయకట్టు వరకు నీరు అందించి అధిక దిగుబడి సాధించాలని కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఆకాంక్షించారు. ఈ సమావేశంలో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డితో జిల్లా కలెక్టర్ ఆనంద్, ఇరిగేషన్ ఎస్ ఇ దేశీనాయక్, ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కావ్య కృష్ణారెడ్డి, కాకర్ల సురేష్, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి, పెన్నాడెల్టా ఛైర్మన్ జెట్టి రాజగోపాలరెడ్డి, సోమశిల ప్రాజెక్ట్ ఛైర్మన్ కేశవచౌదరి తదితరులు పాల్గొన్నారు.

# రెండో పంటకి వెంటనే నీళ్లు విడుదల చేయండి - వీరి చలపతి రావు

కొడవలూరు నివాస్ న్యూస్ ప్రతినిధిఏప్రిల్ 18 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గంల కొడవలూరు మండలం నార్త్ రాజుపాలెం లో మాజీ మంత్రివర్యులు, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, రాష్ట్ర వైసీపీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఆదేశాలు మేరకు కోవూరు వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షాన విలేకరల సమావేశం నిర్వహించిన వై ఎస్ ఆర్ సి పి జిల్లా అధికార ప్రతినిధి వీరి చలపతి రావు మాట్లాడుతూ రెండో పంట వేసుకునేనందుకు నీళ్లు కోసం ఎదురుచూస్తున్న రైతులకు వెంటనే నీళ్లు విడుదల చేయాలి పాలకులకు ఎలాగో పట్టని రైతుల మొర కనీసం జిల్లా కలెక్టర్ అధికారులైన ఐన స్పందించి వెంటనే ఏ బి మీటింగ్ నిర్వహించు తేదీలు ఖరారు చేసి తగిన చర్యలు తీసుకోని రైతులకు న్యాయం చేయాలి డెల్టా ప్రాంతం కోవూరు



నియోజ్గికవర్గం లో పండించిన పంట ఎంత? ప్రభుత్వం కొనుగోలు చేసిన పంట ఎంత? చెప్పిన విధంగా రైతుల దగ్గర ధాన్యం కొనుగోలు చేయాలి అలాగే గిట్టుబాటు ధరలు ఇవ్వాలి ఈ కార్యక్రమం లో కోవూరు నియోర్జికవర్గ రైతులు మరియు వై ఎస్ ఆర్ సి పి పార్టీ సీనియర్ నాయకులు, రైతు విభాగ అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# రెడ్ హాట్ బికినీతో కిల్ చేసిన దిశా పటానీ




రెడ్ హాట్ లుక్ తో వేడి పెంచడంలో దిశా పటానీని కొట్టేవాళ్లే లేరు. ఈ అందాల భామ బీచ్ బికినీ షోలకు అంతూ దరీ లేదు. నిరంతర వెకేషన్లతో యువతరానికి బోలెడంత ట్రీటిస్తోంది. తాజాగా మరోసారి బీచ్ లో దిశా పటానీ అందాల ఆరబోతలో చెలరేగిపోయింది. రెడ్ హాట్ బికినీ ధరించి అలా ఇసుక తిన్నెల్లో శయనించిన దిశా పటానీ ఫోజులు వైరల్ గా మారాయి. ఈ లుక్ లో దిశా పటానీ తన మేకప్ ను సింపుల్ గా ఉంచుతూ బంగారు చెవిపోగులు మెడలో బంగారు చైన్ తో స్పెషల్ గ్లామ్ ని యాడప్ చేసింది. దిశా పటానీ తన అద్భుతమైన ఫోటోగ్రాఫ్ లతో తన అభిమానుల హృదయాల్ని కొల్లగొడుతోంది. ఈ ఫోటోలను పోస్ట్ చేస్తూ తాను నిజమైన బీచ్ బేబ్ అని ప్రకటించింది. నెట్ ఫ్లిక్స్ యే కాళీ కాళీ ఆంఖీన్ దిశా పటానీని ఆకర్షించినట్లు కనిపిస్తోంది. షో- థీమ్ ట్రాక్ లో తాను డ్యాన్స్ చేస్తున్న వీడియోను షేర్ చేయడానికి దిశా తాజాగా ఇన్ స్టాగ్రామ్ లోకి వెళ్లింది. నెట్ ఫ్లిక్స్ సిరీస్ కి షారుఖ్ ఖాన్ బాజీగర్ చిత్రంలోని యే కాళీ కాళీ ఆంఖీన్ ఐకానిక్ పాట ను యాడప్ చేశారు. తన వీడియోతో దిశా YKKAGroove Instagram రీల్స్ ఛాలెంజ్ ని ప్రారంభించింది. ఇదే విషయం గురించి దిశా మాట్లాడుతూ నేను 90ల నాటి థ్రిల్లర్ ల అభిమాని - ఆకట్టుకునే సంగీతం- డ్రామా - యాక్షన్ - అవన్నీ మిమ్మల్ని కట్టిపడేసే పూర్తి ఎంటర్ టైనర్ లు. యే కాళీ కాళీ ఆంఖీన్ వీటి నుండి ప్రేరణ పొందుతుంది! నేను ఎప్పుడు Netflix కూడా ఐకానిక్ తరహా రెండిషన్ తో వస్తోందని విన్నాను.

# అప్పుడు మామ.. ఇప్పుడు అల్లుడు.. అమ్మడు సందడే సందడి!

ఇప్పుడు అల్లుడు సరసన నటిస్తోంది. మరో హిట్ కొట్టేందుకు సిద్ధమవుతోంది. ఆమె ఎవరో కాదు మీనాక్షీ చౌదరి. మొన్న మామయ్యతో బ్లాక్ బస్టర్ సక్సెస్ సాధించిన ఆ హీరోయిన్.. ఇప్పుడు అల్లుడు సరసన నటిస్తోంది. మరో హిట్ కొట్టేందుకు సిద్ధమవుతోంది. ఆమె ఎవరో కాదు మీనాక్షీ చౌదరి. విక్టరీ వెంకటేష్ హీరోగా నటించిన సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో 2025ను సక్సెస్ ఫుల్ గా స్టార్ట్ చేసిన అమ్మడు.. నాగచైతన్య అప్ కమింగ్ మూవీలో హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. అయితే మామాఅల్లుళ్లతో వెంటవెంటనే స్క్రీన్ షేర్ చేసుకున్న హీరోయిన్స్ లో మీనాక్షీ చౌదరి ఒకరు. అదే సమయంలో నాగచైతన్య రీసెంట్ గా తండేల్ తో ఎలాంటి హిట్ అందుకున్నారో అందరికీ తెలిసిందే. శ్రీకాకుళానికి చెందిన కొందరు మత్స్యకారుల నిజజీవితంలో జరిగిన సంఘటనల ఆధారంగా చందూ మొండేటి తెరకెక్కించిన ఆ మూవీతో రూ.100 కోట్ల విజయాన్ని సాధించారు. స్టార్ బాయ్‌కి అది బిగ్ ఛాలెంజ్‌గా మారిందిగా! దీంతో ఇప్పుడు చైతూ అప్ కమింగ్ ప్రాజెక్ట్ 24పై అందరి ఫోకస్ పడింది. కొంత కాలం క్రితం రిలీజ్ అయిన విరూపాక్షతో ప్రేక్షకులను మెప్పించిన యంగ్ డైరెక్టర్ కార్తీక్ దండుతో సినిమా చేయనున్నారు నాగ చైతన్య. ఆధ్యాత్మిక అంశాలతో ముడిపడి ఉన్న మిస్టిక్ థ్రిల్లర్ గా.. గ్రాండ్ గా సినిమా రూపొందనున్నట్లు కొద్ది రోజుల క్రితం వార్తలు వినిపిస్తున్న సంగతి తెలిసిందే. సినిమాలో చైతన్య రెండు కోణాలు ఉన్న రోల్ లో కనిపించనున్నారని తెలుస్తోంది. ఫుల్



గా మేకోవర్ చేసుకోనున్నారని సమాచారం. దీంతో కెరీర్ లో నెవ్వర్ బిఫోర్ పాత్రలో నటించనున్నారని వినికిడి. ఆయన సినీ కెరీర్ లోనే భారీ బడ్జెట్ సినిమా కానుందని, గ్రాఫిక్స్ పనుల కోసమే బడ్జెట్ లోని ఎక్కువ భాగం ఖర్చు చేయనున్నారని జోరుగా ప్రచారం సాగుతోంది. అయితే విరూపాక్షలో తన దర్శకత్వ ప్రతిభ అంటే ఏంటో చూపించిన కార్తీక్ వర్మ.. పౌరాణికాలను, సస్పెన్స్ మిళితం చేసే మరో ఉత్కంఠభరితమైన థ్రిల్లర్ గా %చీజ% 24ను అందించాలనే ఆసక్తిగా ఉన్నారని సమాచారం. మొత్తానికి చైతూ త్వరలోనే మరిన్ని అప్డేట్స్ తో మేకర్స్ సందడి చేయనున్నారని తెలుస్తోంది. దీంతో సినిమా కోసం అంతా వెయిట్ చేస్తున్నట్లు నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు.

## నివాస్ న్యూస్ సినిమా




నభానటేష్ హాట్ టాప్ వైట్